ANDHRA BHOOMI ... Grams: "BHOOMI"
SECUNDERABAD. ANDHRA PRADESH Phone: Editorial—72127 Office—Three Lines—72126 ... Regd. H. 309

Date = 22-9-71

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

112471

ఆంధ్రభూమి చందారేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	4-10	4-75	5-85
మూడు నెలలకు	12-25	14-00	16-00
అర్ధ సంవత్సరానికి	24-00	27-50	31-50
సంవత్సరానికి	47-00	54-00	62-00

వివరాలకు సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆంధ్ర)

టెక్స్‌మో మోటార్లు అండ్ పంపులు
ఓనసంవత్సరముగ్యారంటీ * ఫోన్:72247 - గ్రామ్స్:TEXMOTOR
నకిలీలనుదూరి మోసపోకండి
టెక్స్‌మో ఇండస్ట్రీస్ 43129, సాత్రాపుర్, సికింద్రాబాద్-3

సంపుటి 11 : సంచిక 344 * సికిందరాబాద్ 22—9—1971 బుధవారం * 6 పేజీలు 13 పైసలు

నూతన నాయకుని ఎన్నికకై 25వ తేదీన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం

కొత్త నాయకుని ఎంపిక బాధ్యత ప్రధానికి వదలడం మంచిది

నలుగురు కాబోయే నాయకుల ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు సెప్టెంబర్ 21

బ్రహ్మానందరెడ్డి స్థానంలో కొత్తనాయకుని ఎంపిక బాధ్యతను పూర్తిగా ప్రధానికి వదలివేయాలని నలుగురు అధికార కాంగ్రెస్ కాబోయే నాయకులు ఇతర అధికార కాంగ్రెస్ కాబోయే నాయకులను కోరారు.

శ్రీయుతులు టి పాండుమన్యం, కె విజయభాస్కరరెడ్డి (విధాన పరిషత్తు సభ్యులు) కె రామలు, కె ఎస్. నారాయణ (శాసనసభ సభ్యులు) ఒక సంయుక్త ప్రకటనలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తీసుకున్న చర్యలను అంతా అభినందించుతున్నారని తెలిపారు.

కొత్త నాయకుని ఎంపిక విషయంలో గడచిన కొన్ని రోజుల నుండి వివిధ అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయని ఒక తరహా ఈ అంశాన్ని ప్రధానికి వదిలివేసిన తర్వాత ఎట్టి వరతులనైనా విరిం కరం కూడదని వివిధ అభిప్రాయాలను వ్యక్తం చేయడం వల్ల అనవసరమైన వివాదాలు తయారవుతాయని వారు అభిప్రాయపడినారు.

పాకిస్తాన్‌కు చైనా నుండి లక్షలాది టన్నుల బియ్యం సరఫరా

న్యూఢిల్లీ సెప్టెంబర్ 21 (యు ఎన్ ఐ)

సరఫరా పరపతి ఒప్పందం కింద లక్ష టన్నుల బియ్యాన్ని చైనా తూర్పు బెంగాల్‌కు సరఫరా చేస్తున్నదని పాకిస్తాన్ ఎన్ పి పి వారాసంస్థ ప్రచురించినది.

[illegible] టన్నుల బియ్యాన్ని ఇప్పటికే [illegible]లకు ఎక్కించారని అక్టోబర్ సెప్టెంబర్ నెలలో 30 వేల టన్నుల [illegible] నవంబరులో 20 వేల టన్నుల [illegible] సరఫరా చేసారని ఆ వారాసంస్థ [illegible]

బ్రహ్మానందరెడ్డి ప్రకటన

ఢిల్లీలో పార్టీ అగ్రనాయకుల సమాలోచనల కొనసాగింపు

హైదరాబాద్, సెప్టెంబర్ 21 (యు ఎన్ ఐ)

నూతన నాయకుని ఎన్నుకోవడానికి గాను కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ ఈ నెల 25వ తేదీన సమావేశమవుతుందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేటి రాత్రి ప్రకటించారు.

సమావేశం తేదీని గురించి ఎ.ఐ.సి.సి ప్రధాన కార్యదర్శి శ్రీ శంకర్ దయాళ్ శర్మ నేటి రాత్రి టెలిఫోన్‌లో తనకు తెలియజేసినట్లు శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరించారు.

పరిశీలకులనే సమావేశం నోటీసుగా పరిగణించి సభ్యులందరు రావాలని సందేశం అయన విజ్ఞప్తి చేశారు.

వి. బి. రాజు చర్చలు

రాజ్యసభ సభ్యుడు శ్రీ వి బి రాజు నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకున్నారని ఢిల్లీనుంచి యు ఎన్ ఐ వారసంస్థ తెలియజేస్తున్నది.

తెలంగాణా ప్రాంతానికి చెందిన వ్యక్తే నూతన నాయకుడుగా ఎన్నికకావాలని [illegible] ఇందిరాగాంధీ కోరుకుంటున్నప్పటికీ ప్రధాన మంత్రి సిఫారసుకు ఏకాభిప్రాయం కుదుబడి ఉంటుందని శ్రీ వి బి రాజు ప్రధాన మంత్రికి చెప్పినట్లు తెలుస్తున్నది.

నూతన నాయకుని ఎన్నిక సమస్యను గురించి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నేటి రాత్రి చర్చించారు.

శ్రీ దీక్షిత్ నేడు ప్రధాన మంత్రితో కూడా ఈ విషయమై మాట్లాడారు.

నూతన నాయకుడు ఎవరవుతారనే విషయమై రేపు తుది నిర్ణయం జరుగుతుందని అనుకొంటున్నారు.

ప్రధాని నిర్ణయించే నూతన నాయకుని పేరును ప్రధాన కార్యదర్శి శ్రీ శంకర్ దయాళ్ శర్మ కు తెలియజేసినట్లు శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరించారు.

పరిశీలకులనే సమావేశం నోటీసుగా పరిగణించి సభ్యులందరు రావాలని సందేశం అయన విజ్ఞప్తి చేశారు.

వి. బి. రాజు చర్చలు

రాజ్యసభ సభ్యుడు శ్రీ వి బి రాజు నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకున్నారని ఢిల్లీనుంచి యు ఎన్ ఐ వారసంస్థ తెలియజేస్తున్నది.

తెలంగాణా ప్రాంతానికి చెందిన వ్యక్తే నూతన నాయకుడుగా ఎన్నికకావాలని

పంచాంగం

బుధవారం, సెప్టెంబర్ 22

స్వస్తి శ్రీ క్రోధనామ సంవత్సర దక్షిణాయణ శరదృతౌ భాద్రపద మాసే కృష్ణ పక్షే తిథి గం 8.88 నిం॥ వరకు తదుపరి చవితి దివా సాయంత్రం గం. 5-16 నిం॥ వరకు తర్వాత స్వాతి నక్షత్రం రాత్రి గం 11-8 నిం॥ నుండి గం 1-28 నిం॥ వరకు

దినమంతయూ సర్వ సాధారణముగా శుభము

ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభమునకు ప్రయాణములకు ఉద్యోగ ప్రయత్నములకు, స్త్రీకుశలివస్తు కళాంగ సంబంధ విషయములకు, గృహ వినతియందు మార్పులకు, మిత్రుల నుండి సహాయాపేక్షకు శుభము

మధ్యాహ్న సాయం సమయముల వ్యాపారపు ఒప్పందములకు సంగీత కళల, చలన చిత్రరంగ సంబంధి విషయములకు ప్రయాణములకు ఉద్యోగ ప్రయత్నములకు, స్త్రీకుశలివస్తువులకు బహిరంగ సభలకు శుభము

వ్యాపార రంగం:- నిండి బంగారములు యథాతథముగా నుండును మూలధనం, మూలధనం పెంపులు, వస్త్ర ఆనవరాల స్థాపకులు పేర్లు దర తగ్గును.

ఆంధ్రభూమి

బుధవారం, 22 సెప్టెంబరు 1971

అసహజ ప్రవర్తన—కృతక విధానాలు

తెలంగాణా సమస్య:- అధికార కాంగ్రెస్‌లో వెంటనే చేరడానికి ప్రతిపక్ష కాంగ్రెస్‌పార్టీ మన్యులు పడుతున్న తహ తహ;- కాంగ్లా సమస్య పరిష్కారానికి జాతీయ, అంతరాష్ట్రీయ యశోధనులు ప్రకటిస్తున్న ఉచిత సలహాలు;- అనేక విశ్వవిద్యాలయాలలో విద్యార్థుల అసంతృప్తి. హింసాకాండ;- అధికార కాంగ్రెస్‌పార్టీలోని అభ్యుదయవాదుల నిరవధిక నినాదాలు;- మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ పాలసీ ప్రకటనలు;- —ఏ పరిణితిని, ఎవరి విధానాలను, ఏ పరిణామాన్ని, గమనించినా, ఎటుచూసినా, సర్వత్రా కృతక ధోరణులు, అసహజత్వం, గోచరిస్తున్నాయి;- ప్రేరణలు బోధపడవు;— మాటలకు, చేతలకు సమన్వయం లేకపోయినా పరవాలేదు;— స్వప్రయోజన వరుల అవకాశవాదంలో క్రియలకు వాదాంతకు అనుసంధానం ఉండదని అందరికీ తెలుసును;- ఐతే మాటలకు శనీనం అర్థం ఉండాలికదా?— అనుసరించే విధానాలు వారి స్వప్రయోజనాలను సాధించాలికదా?. రెండూ కొరవడిన సంరంభాన్ని ఏమనాలి?

తెలంగాణా సమస్యకు సంబంధించినంతవరకూ, వారం రోజుల నుండి నడుస్తున్న తతంగం అందరికీ తెలుసును;- ప్రముఖుల మెలికల నడక ఫలితాలు రేపోమాపో బయటపడతాయి;- వీక్షించడం మంచిది.

రాష్ట్రంలో ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు కొందరు అధికార కాంగ్రెస్‌లో చేరదలుచుకున్నారు;— వారిని చేర్చుకోవడానికి శ్రీమతి గాంధీగారు సుముఖంగా ఉన్నారు;- నేటి వరకూ అభ్యుదయ వ్యతిరేకులుగా వ్యవహరించినవారు, శ్రీమతి గాంధీగారి పాలసీను బీర్చిచెండాడుతూ శతాధికవ్యాసాలు వ్రాసి ప్రచురించినవారు, వేదికలపైన ఉపన్యాసాలిచ్చి, ఇందిర నాయకత్వం దేశానికి హానికరమనీ, ప్రజాస్వామ్య వ్యవస్థను ఆమె నాశనం చేస్తున్నారని హెచ్చరించినవారు — రేపు అధికార కాంగ్రెస్ లో చేరగానే మహాభ్యుదయవాదులూ, సామ్యవాద సమాజనిర్మాతలూ అవుతారా?-

హృదయ పరివర్తన అంత సులభమా?

నిన్నటి వరకూ ఉభయ పక్షాలవారూ పరస్పర విమర్శలతో దుర్భాషలతో, నిందారోపణలతో, కాలక్షేపం చేశారు;- అభ్యుదయ భావాలు ఏ కోణాలనాలేని రాజకీయ వ్యవహర్తలు అధికార కాంగ్రెస్‌లో చేరగానే ప్రగతివాదిగా ఎలా మారిపోతారు;- గురజాడవారి కన్యాశుల్కం "నాటకంలో గిరీశంగారు —"ట్రూ రిపెంటెన్స్ ట్వంటీఫోర్ అవర్స్ బాలదా?"- అంటాడు;- ప్రతిపక్ష కాంగ్రెస్‌వారి వ్యవహారం అలా ఉంది;- వారి దృష్టిలో నిన్నటి వరకూ శ్రీమతి గాంధీగారు నియంత;— ఇంకా బాలా బాలా;— రేపటినుండి గొప్ప నాయకురాలు;— ఆమె నాయకత్వం ఒక్కటే దేశానికి శరణ్యం;- అంటూ "చెక్క భజన" ప్రారంభిస్తారు.

వారిలో హృదయ పరివర్తన వచ్చిందంటారు శ్రీమతి గాంధీ;- ప్రహసనాన్ని గమనిస్తున్న సిద్ధాంతిక పరిశీలకులకు ఉభయుల ప్రవచనాలూ అర్థరహితముగా ధ్వనిస్తాయి;- సమస్తమూ కృతకం;- అసహజత్వం తొణికిసలాడే ప్రవర్తన అతి సామాన్య నైతిక విలువలు సైతం పూర్తిగా నశించాయి;— పోనీ, అధికార కాంగ్రెసు పార్టీకి మెజారిటిబలం లేదా అంటే బహుండమైన మెజారిటీఉంది;- ప్రతిపక్ష కాంగ్రెసువారి సహాయం అక్కరలేదు;- ఐనా, అధికార కాంగ్రెసుపార్టీని "ధర్మశాల"గా రూపొందిస్తున్నారు.

బాంగ్లాదేశ్ సమస్యను చర్చించడానికి 24 దేశాల అనధికార ప్రతినిధుల మహాసభ ఢిల్లీలో మూడు రోజులపాటు జరిగింది;— మహా మహులందరూ జలపాతం హోరువలె ఉపన్యాసాలిచ్చారు;- చాలా విచిత్రాలు జరిగాయి;- అనధికార సమావేశం కనుక, ఢిల్లీ అధికారులు దూరంగా ఉన్నారు;- అంతవరకూ బాగుంది;- కాని, సమావేశానికీ ప్రభుత్వానికీ ఎటువంటి సంబంధమూ లేదని తెలియ చేయాలనే తహతహ ఎంతవరకూ వెళ్ళిందంటే. సభాభవనంచుట్టూ టాఫిక్ కంట్రోలు చేయడానికి పోలీసు సహాయాన్ని సైతం నిరాకరించారట! వేలాది జనం;- 24 దేశాల నుండి వచ్చిన ప్రతినిధులు;- వందలాది మోటారుకార్లు;- అనధికార ప్రతినిధులైనా వారందరూ మన దేశానికి అతిథులు కారా?- "అతి జాగ్రత్త" మాత్రాన్ని హాస్యాస్పద బిందువు వరకూ ఢిల్లీ అధికారులు సాగదీశారు;- అసహజత్వం:- కృతక ప్రవర్తన.

నరే, సమావేశమైన మహామాన్యులకు సమస్య పరిష్కారం విషయంలో మౌలికమైన ఆలోచన ఒక్కటి కూడా స్ఫురించలేదు.

ప్రతినిధులు గజిబిజి అభిప్రాయాలు వెలిబుచ్చారు;- ఆచరణ సాధ్యంకాని సూచనలు చేశారు;- బాంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని ప్రపంచ రాజ్యాలవారందరూ గుర్తించాలన్నారు;- విప్లవయోధులకు ఆర్థిక ఆయుధ సహాయాన్ని అందించాలన్నారు ఇంకా ఏవేవో అన్నారు

సమావేశాన్ని అటుంచుదాము;- మన ప్రభుత్వం పాలసీ ఏమిటి? రాజకీయ పరిష్కారం కుదరాలంటున్నది;- ఐతే, ఎటువంటి రాజకీయ పరిష్కారం? ఎవరెవరి మధ్య పరిష్కారం? లక్షలాది అమాయికలను వధిస్తున్న హంతకులతో బాంగ్లా ప్రజలకు రాజీ కుదరడం సంభవమా?- మానవ చరిత్రలోనే ఇంతవరకూ ఇలాంటి దారుణ మారణకాండ జరగలేదు;- రాక్షస నియంతలతో బాంగ్లా ప్రజలకు రాజీ కుదరడం అసాధ్యం;- ఊహించరానిది;. యాహ్యాసియంత చేతల్లో బాంగ్లాదేశం స్మశానవాటికగా మారిపోవాలి;- లేదా, మన ప్రభుత్వం వెంటనే బాంగ్లాదేశాన్ని ఆక్రమించుకోవాలి;- ఇంకొక మార్గం లేదు.- ప్రపంచ రాజ్యాలు కలగచేసుకుంటాయనీ, బాంగ్లా ప్రజల్ని రక్షిస్తాయనీ. ఇంకా ఆశిస్తూ కూర్చోవడం అర్థరహితం;- మన కేంద్ర ప్రభుత్వానికి కర్తవ్యం తోచక, ప్రపంచ రాజ్యాలకు హితబోధ చేస్తున్నది:- అసహజమని తెలిసినా, అదే పాలసీ అనుసరిస్తున్నది.

ఏ సమస్య తీసుకున్నా అంతే:- ప్రస్తుతం అరడజను యూనివర్శిటీలు మూసివేశారు;- విద్యార్థులు హింసాకాండకు దిగి అరాచకం సృష్టించారు;- ఎందుకు?- విభిన్న కారణాలు;- అసంతృప్తి;- వ్యక్తి వికాసానికిగాని, పోనీ ఉపాధికిగాని తోడ్పడని విద్యావిధానం, సంఘంలో సమస్త రంగాలలోనూ పొగమంచువలె వ్యాపించిన అవినీతి—అన్నీ కలిసి యువతరంలో అవిద్యనూ, అవకాశాన్ని పెంచుతాయి:- రాజకీయ నాయకులు చిలక పలుకులు వల్లించడం మినహా విద్యార్థుల గొంతెమ్మని చూరగొనలేకపోతున్నారు;. విద్యార్థి లోకానికి నాయకత్వం వహించి ఉద్రేజపరిచే జాతీయస్థాయి మహోన్నతవ్యక్తి నేడు దేశంలో కానరావడం లేదు;. ఎక్కడికక్కడ స్థానిక పెత్తందార్లు విద్యార్థులను వశపర్చుకొని పెడతోవ పట్టిస్తున్నారు అతిరథ, మహారథుల తరం అంతరించింది;- మరుగుజ్జులు మిగిలారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీవారు సైతం అవకాశ వాదాన్ని అవలంబించారు;- గాలివాటం చూసి పాలసీలు సవరిస్తున్నారు;- మార్క్సిస్టు కమ్యూనిస్టులు జాతీయ సమైక్యాన్ని భగ్నంచేసే సిద్ధాంతాలను ప్రచారం చేసినా, తాను విశ్వంచిన ఆదర్శాలకోసం ఎంతటి త్యాగమైనా చేస్తారనే పేరు ఉండేది;- ఆ పార్టీలోనూ కాలుష్యం ప్రవేశించింది.

అధికార కాంగ్రెసు పార్టీవారి ప్రవర్తన నిరాశ కలిగిస్తున్నది;. శ్రీమతి గాంధీగారు నిర్దిష్ట ధ్యేయాల సాధనకోసం కొంతకాలం నియంతగా వ్యవహరించినా పరవాలేదు;— కాని, పార్టీ గమనం పాత పద్ధతిలోనే సాగుతున్నది;. సిండికేట్‌వారిని ఓడించడానికి తనకు సహాయం చేసిన వారందరినీ శ్రీమతి గాంధీగారు ప్రస్తుతం శిక్షిస్తున్నారు;- వారిని పదవులనుండి దించివేసి ప్రవాసానికి పంపిస్తున్నారు;- సిండికేట్‌వారిని తిరిగి అధికార కాంగ్రెసులో చేరుస్తున్నారు;— ఇదేమి సంరంభం?- ఎవరు నిజమైన అభ్యుదయ వాదులు;- అంతా అయోమయం;- నవసమాజ నిర్మాణాన్ని కాంక్షించే యువతరం నాయకులకు పార్టీలో ఎక్కువ వలుకబడి కల్పించారు శ్రీమతి గాంధీ;- పోనీ. ఆ బృందంలోని వారందరూ స్వార్థరహిత ఆదర్శ వాదులుగా కానిస్తున్నారా?- త్యాగం చేస్తున్నారా?- లేదు;- కలహాలు సృష్టించి మతా రాజకీయాలు నడిపిస్తున్నారు. దర్బారు రాజకీయాలు నడిపించే వంది మాగధులు జనావళికి సుందర స్వప్నాలు వంచిపెడుతున్నారు.

ఢిల్లీలో ఆంధ్రేతరులకు తెలుగు తరగతులు

న్యూఢిల్లీ సెప్టెంబర్ 21

తెలుగు మాతృభాషవారికి తెలుగు నేర్చుకోవడానికి ఢిల్లీ ఆంధ్ర ఎడుకేషన్ సొసైటీ ప్రారంభించింది

ఈ తరగతులకు ఇటీవల శ్రీకాకుళం వసతి మందిరంలో శ్రీ వేమరాజు భానుమూర్తి పారంభోత్సవం జరుపారు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ కమీషనర్ శ్రీ తాళ్లపల్లి వేటాభిరామారావు అధ్యక్షత వహించారు

ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ వేముల జగన్నాథం సభికులకు స్వాగతం చెప్పారు ఢిల్లీలోని ఆంధ్రేతరులకు తెలుగు నేర్చి, కృషి గత సంవత్సరం ప్రారంభించామని అయితే ఈ ప్రయత్నం ఆశించినంగా ఫలయవలసి వచ్చిందని అయన అన్నారు

శ్రీ రామారావు ప్రసంగిస్తూ మాతృభాష మాత్రమేగాక పరలోకభావను నేర్చుకుని, ఇతరులతో వారి భాషలో మాట్లాడగలిగినప్పుడు అపోహలు అభిప్రాయ భేదాలు తొలగిపోయి జాతీయ సమైక్యత తోడ్పడుతుందని చెప్పారు భావనిన్నంటికీ ఒకే లిపి ఉండటం ఆంధ్రనీయమని అయితే ప్రజలమధ్య ప్రపంచ దేశాలమధ్య దూరాలు అంతరించి పోతున్న ఈనాటి పరిస్థితుల దృష్ట్యా ఒక్క భారతీయులు ప్రపంచ భాషలను నేర్చుకోవడం ప్రయోజనకారి కాగలదని అన్నారు నూచించారు ఢిల్లీ లిపిలో తెలుగును నేర్చుకొనడం ముఖ్యంగా హిందీ మాతృభాషగా గల వారికి బాల సంభవమని అన్నారు తొలిపాఠం వారు చక్కగా నుడుపుగా నేర్చుకునే పద్ధతిలో చెప్పారు

పాఠశాల పాలకవర్గ అధ్యక్షులు శ్రీ గోవిందు సత్యారావు వందన సమర్పణ చేశారు

వేములవాడలో గృహనిర్మాణ సంఘం

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ, సెప్టెంబరు 21

వేములవాడలో గృహనిర్మాణ సహకార సంఘానికి దిగువవారు ఎన్నికైనారు

అధ్యక్షుడు: ఎస్ అహమద్ ఉపాధ్యక్షుడు: పి బ్రహ్మయ్య కార్యదర్శి: సి శంకరయ్య

సభ్యులు శ్రీ సాంబయ్య, నయీద్ సాదిక్

పరిశీలనలో విదేశీమారకం నిల్వల సమస్య పరిష్కారానికి కొత్త నియమావళి

ప్రపంచ దేశాలకు లాల్ సూచన

న్యూఢిల్లీ సెప్టెంబర్ 21 యు ఎన్ ఐ

వర్తమాన దేశాల ఆర్థిక వ్యవస్థను వాణిజ్య వ్యయోజనాలను పరిరక్షించడానికి గాను విదేశీమారక ద్రవ్యపు నిల్వలకు సంబంధించిన సమస్యలపరిష్కారానికిగాను అంతర్జాతీయ స్థాయిలో కొత్త నియమావళిని రూపొందించాలని విదేశీ వాణిజ్యశాఖ కార్యదర్శి హెచ్ లాల్ అన్నారు

విదేశీ వాణిజ్యవేత్తల శాస్త్రీయ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ప్రపంచ అంతర్జాతీయ ద్రవ్య సంక్షోభంవల్ల వర్తమాన దేశాల ఆర్థికవ్యవస్థ బాగా దెబ్బతిన్నదని ఇది ప్రభావం దీనిపై బాగాకనవస్తున్నదని శ్రీ లాల్ ఆందోళన వ్యక్తం చేశారు

సంపన్న దేశాలలో వర్తమాన దేశాల సరకుల విక్రయానికి ఇతోధిక అధికారాలకోసం ఎదురుచూస్తున్న యీ తరుణంలో వసత అరికి సంక్షోభం పరిణితి తారుమారు చేస్తున్నదని అయనఅన్నారు

డాలర్‌పై ఒత్తిడి తగ్గించడానికి అమెరికా ప్రకటించిన నిర్ణయం కొనసాగుతున్న దర్యాప్తు వల్ల భారత దేశపు ఎగుమతులు దెబ్బతినే ప్రమాదం ఏర్పడినదని కొన్ని రాష్ట్రాలు యూరప్ దేశాలు ఎగుమతి మార్కెట్ ద్రవ్యాలను వాటి విలువ అని నిర్ణయించుకునే రీతిగా సడలిస్తే దేశీయ తో భారత దేశం దిగుమతులకు ఎక్కువ మొత్తాలు చెల్లించవలసిరావచ్చునని అయన అన్నారు

వెనుకబడిన జాతుల అభివృద్ధిపట్ల ప్రధాన శ్రద్ధాసక్తులు

నగరసభలో అభినందన తీర్మానం

హైదరాబాద్ సెప్టెంబరు 21

బలహీనవర్గం పరిస్థితుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత నివ్వనున్నందుకు ప్రధాని ఇందిరాగాంధీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ వెనుకబడిన వారాల ప్రయోజనాల నమోదులో నేడొక తీర్మానమును ఆమోదించారు

ఈ సమావేశమునకు వెనుకబడిన తరగతుల వాయకుడు జి నారాయణరావు గౌడు అధ్యక్షత వహించారు పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి ప్రకాశం పరియు తెలంగాణా తొమ్మిదిజిల్లాలనుండి వివిధ సంఘములకు చెందిన వందమంది ప్రతినిధులు హాజరయినారు

రాష్ట్ర అనాథాలయ బహిళా పరిషత్ సమ్మతి ప్రకారం పదోతరగతి వ్యవస్థలో మంత్రివర్గములో ఇరవై సంవత్సరాలు తరువాత సీట్లు కేటాయించాలనీ విద్యాసంస్థలలో ప్రవేశానికి ఉద్యోగాలలో నియమకానికి వెనుకబడిన జాతులవారికి రిజర్వేషన్లు ఇవ్వాలని అభిప్రాయపడ్డ అమేరికా పార్లమెంటులో ఒకబిల్లు ప్రవేశపెట్టాలనినారో నారాయణరావుగౌడ్ సూచించారు

త్రియుతులు రావిగోని ఈశ్వరయ్య జక్కంశెట్టి ఆదినారాయణ కె వెంకట నారాయణ సత్యనారాయణ రాజు డి యస్ స్వామి, వె సత్యనారాయణ పర్యవేక్షకులు ఈ సమావేశములో పాల్గొనగలరు. తదనంతరము మరికొన్ని తీర్మానములను ఆమోదించారు

అధికారిక టోకు ధరల సూచి

న్యూఢిల్లీ సెప్టెంబర్ 21

అధికారిక టోకు ధరల సూచి (1962 మార్చితో అంతమైన సంవత్సరం 100 పాయింట్లు పాతిపదికగా తీసుకొంటే 1971 సెప్టెంబరు 4వ తేదీతో అంతమైన వారంలో 192.7 పాయింట్లకు పెరిగింది అంతకు ముందు వారంలో ఇది 192.2 పాయింటు మాత్రమే ఉన్నది ఈ సమీక్షా వారంలో అంతకు ముందు వారంలో కంటె ఈ సూచి 0.3 శాతం పెరిగింది

పులివేటకు వెళ్లి పిల్లల పట్టుకున్న ఉదంతం

(ఆంధ్రభూమి విలేకరి)

కాకినాడ, సెప్టెంబర్ 21

తూర్పు గోదావరిజిల్లా రాజమండ్రి అడవిలోని ఇర్లూరపాలెంవద్ద ఇద్దరు పులి పిల్లలను పట్టుకున్నారు

దాదాపు పంది పిల్లలను చంపిన పులిని బంధించడానికి త్రియుతులు కె. సుబ్బారావు కె రామకృష్ణ నాయకత్వాన గల వేటగాళ్ళ బృందానికి పులికి బదులు దాని పిల్లలు దొరికాయి. పదిహేనురోజుల వయసుగల ఈ పులి పిల్లలో ఒకటి ఆడది, మరొకటి మగది

కలెక్టర్ శ్రీ మాలకొండయ్య రాజమండ్రిలో మకాం చేసిన సందర్భంలో పులి బాధకు గురిఅయిన రైతులు ఫిర్యాదు చేశారు అప్పుడు పులిని పట్టుకోడానికి ఈ బృందాన్ని నియమించారు ఒకవేళ పులి పట్టబడకపోయి నట్లయితే దానిని చంపడానికి ఎలిమినేటరు అనుమతి నివ్వగలుగుతానని కలెక్టరు ప్రజలకు హామీఇచ్చారు

యువజనుల సంక్షేమానికి పథకాలు

జాతీయ యువజన మండలి సిఫార్సులకు కేంద్రం ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21

ఎమర్జెన్సీకాలంలో విద్యార్థులు కాని యువజనులకోసం జాతీయ స్థాయిలో ఒక కార్యక్రమం ప్రారంభించే దానికు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది విద్యార్థేతర యువజనుల కోసం కార్యక్రమాలు ప్రారంభించనుండగా జాతీయ యువజన మండలి సిఫార్సులు ఆమోదించారు. దేశీయ యువజనుల సమస్యలు మాత్రమే పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది ఆరు నెలలు శిక్షణా కేంద్రాలను అభివృద్ధి చేసారు ఈ నెలలను అభివృద్ధి పరచడానికి ఈ శిక్షణా కాలంలో దేశంలో 170 జిల్లాలకు ఒక్కొక్కదానికి రు 60 వేల చొప్పున మంజూరు చేసారు శిక్షణ కేంద్రాలను స్థాపించే పథకం కింద ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క కేంద్రాన్ని నెలకొల్పుతారు

వేములవాడ మార్కెట్ కమిటీ ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ, సెప్టెంబర్ 21

వేములవాడ మార్కెట్ కమిటికి సభ్యుల ఎన్నిక ఇటీవల జరిగింది సిరిసిల్ల బాలకిషన్ కూడా సంయుక్తంగా ఈ ఎన్నికలు వరకు సభ్యుల నుండి నిర్వహించడాయి మిగిలిన సభ్యులను స్థానిక వ్యవసాయదారుల నుండి ఎన్నికచేసి ప్రభుత్వం నామినేట్ చేస్తుంది

సభ్యుల ఎన్నిక కార్యక్రమం పూర్తయిన పిదప కమిటీ చైర్మన్ ఎన్నిక జరుగుతుంది

దిగువవారు ఈ నెల 9వ తేదీన జరిగిన ఎన్నికలో గెలుపొందినట్లు ప్రకటించారు

శ్రీ గంపామారుతి వేములవాడ, శ్రీ ఆర్ జగన్నాథం, సిరిసిల్ల శ్రీ కోటగిరి వెంకటయ్య సిరిసిల్ల

కంపెనీలలో డిపాజిట్లకు రిజర్వు బ్యాంక్ హామీలేదని స్పష్టీకరణ

బొంబాయి సెప్టెంబర్ 21 (యు ఎన్ ఐ)

బ్యాంకులు తాను సంస్థలు డిపాజిటను రుణాలను తీసుకొనే సందర్భంలో పాటించవలసిన నియమాలను రిజర్వు బ్యాంకు జారీచేసినది

ఆ నియమాలు డిపాజిటు దార్లకుకొంత మేరకు తోడ్పడగలవేకాని డిపాజిటను రుణాలను తీసుకొన్న సంస్థలు సక్రమంగా పని చేయక నష్టపోయే సందర్భంలోడిపాజిటుదార్లకు ఎట్టి రక్షణలను ఇవ్వలేవని ఒక ప్రకటనా ప్రకటనలో రిజర్వు బ్యాంకు స్పష్టం చేసినది

బ్యాకింగ్ వ్యాపారం చేయని సంస్థలు పరిశ్రమలు వ్యక్తుల నుండి డిపాజిట్లను రుణాలను సేకరించడం కిద్దు అధి సంస్థలలో తమనిధులను అంచనాలు తమ అవసరాలను ఆ కంపెనీలు పూరి చేయని పక్షంలో రిజర్వు బ్యాంకు సహాయాన్ని పొందవచ్చునే భావంలో ఉండరాదని ఈ ప్రకటనలో రిజర్వు బ్యాంకు తెలియ చేసినది

డిపాజిట్లు, రుణాలు తీసుకొనేసంస్థలలో కొన్ని అరికంగా మంచిస్థితిలోనే ఉన్నా అన్నీ పటిష్టంగా ఉన్నాయని తలచడానికి వీలులేదని కంపెనీలు తాని నిర్వాహకుల సామర్థ్యాన్ని గ్రహించి వ్యక్తులు తానిలో తమ పెట్టుబడులను పెట్టాలని ఈప్రకటన సలహా ఇస్తున్నది.

కంపెనీలు తమ దగ్గిలింపబడిన మూలధనం లేక స్వేచ్ఛగా అడుకొనే రిజర్వు నిధులలో 25 శాతానికి మించి డిపాజిటను స్వీకరించరాదని రిజర్వు బ్యాంకు ఆదేశించినది కంపెనీలు సేరీహోల్డర్ల నుండి తీసుకొనే నిధులు లేక కంపెనీ డైరెక్టర్ల గ్యారంటీపై తీసుకొనేనిధులను డిపాజిట్లుగా పరిగణించరని, డిపాజిట్లకై ప్రకటనలు చేసేప్పుడు కంపెనీలు తమ ఆర్థికపరిస్థితికి సంబంధించిన పూర్తి వివరాలను ఇవ్వాలని కూడా రిజర్వు బ్యాంకు ఆదేశించినది.

వేతనాల స్తంభన నిర్ణయం మారకపోతే ఉద్యమం

కేంద్రానికి కమ్యూనిస్టు నాయకుని హెచ్చరిక

దర్భాంగా, సెప్టెంబర్ 21 (యు ఎన్ ఐ)

కార్మికుల వేతనాల సంబంధకి ఇటీవల అధికార కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ గైకొన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోనట్లయితే పర్యవసానం సంగతి వేరే వస్తుందని కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ భూపేష్‌గుప్త కేంద్ర ప్రభుత్వాన్ని నిన్న హెచ్చరించారు

ఆరు రోజులపాటు ఇక్కడ జరిగిన బిహారు రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ శిక్షణ సభా శిబిరం ముగింపు సమావేశంలో మాట్లాడుతూ అయన పైహెచ్చరిక చేసారు

అధికార కాంగ్రెస్ గత అర్థాంతర ఎన్నికలలో చేసిన వాగ్దానాలను అమలు పరచడంలోపూరిగా విఫలమైనదని గుర్తు పెట్టబడిదారులకు లైసెన్సులు ఇస్తూ ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడినదని ఆయన ఆరోపించారు

దేశంలోప్రజలిపోతున్న నిరంకుశత్వం బడా పెట్టుబడిదారీ విధానం, అమెరికన్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా కార్మిక ఉద్యమాన్ని కొనసాగించాలని కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి మండలి నభ్యుడు శ్రీ యోగేంద్రశర్మ పార్టీ సభ్యులను కోరారు.

పోరంపాడు అనుపత్రి పరిస్థితి

ఆర్యా,

పోరంపాడు పాలెకు అనుపత్రిలో బీదలకు వైద్యసౌకర్యం లభించడంలేదు పైగా ఇతర రోగులతో పాటు మరణరోగులను కూడా తెచ్చుకుని ఒకే వార్డులో ఉంచడంవల్ల మామూలు రోగులకు ప్రమాదం జరిగే అవకాశం ఉంటున్నది అనుపత్రితో పారిశుద్ధ్య విషయంలో అశ్రద్ధ వహించడంవల్ల రోగులకు ఇబ్బంది కలుగుతున్నది

అనుపత్రిలో బీదలకు వైద్య సౌకర్యాలతో పాటు పారిశుద్ధ్య ఏర్పాటు చేయగలరని ఎక్షత్రియ వైద్యశాఖాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాము

వెంటయ్య
అబ్దుల్ రహమాన్
నారాయణస్వామి
తదితరులు
పోరంపాడు

* * *

నగరంలో చౌక ధరల సరఫరా

ఆర్యా

జంటనగరాలలోని రేషన్‌షాపులద్వారా చౌకధరలకు సభ్యులు పడుపుతున్నారు పేదవారికి లభించే బియ్యం బీద మధ్య తరగతి కుటుంబాలవారికి సరిపోవడంలేదు కొన్ని రేషన్‌షాపులవారు అదే సర్కిలోని పాలరేషన్ కార్డుల ఉన్నవారికి బియ్యం కేటాయిస్తున్నారు దీనివల్ల బీదలకు సరి ఇబ్బంది కలుగుతున్నది

రేషన్‌కార్డులు నిబంధనలేకుండా చౌక డిపోలలో అందరికీ బియ్యం అమ్మివేసి ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు మనవి చేస్తున్నాము

ఆర్ సీతారామయ్య
సీతారామపేట

* * *

ప్రజాసమితి విలీనం

ఆర్యా

శ్రీ దేవరెడ్డి నాయకత్వాన పనిచేస్తున్న ప్రజాసమితి అధికార కాంగ్రెస్‌లో కలిపివేయడం వల్ల భ్రాంతి నేమి కలిగించదు.

పెట్టుబడిదారుల బడా బూస్వాములవర్గ దృక్పథానికై ప్రత్యక్ష పరోక్షంగా పాటుపడే కాంగ్రెస్‌లో ఏతాదృశ అధికార పదవీ వ్యామోహపరులని వీరంతా కలవగలరని పోనీలిద్దాం యాదిలోగ దేవాలో స్పష్టపరిచింది చెన్నారెడ్డికి కాంగ్రెసందు పదవి అధికారంతప్ప ప్రజలసమస్యలపట్ల ఆంగ్లాణా ఉద్యమాన్ని తన స్వార్థం కోసరం వదలకు బహ్మానందరెడ్డికగల వ్యక్తిగత కక్షసాధించు కొనటంలో పుష్కలంగా ఉపయోగించుకున్న ప్రజలను మోసగించి ద్రోహం చేశారు

ఇప్పటికైనా విద్యార్థులు యువజనులు ఎన్ జి వోలు వర్గ తరగతికి చెందిన వారు కార్మిక కర్షక వర్గాలు తరిగి అలోచించుకుని తాము కోరే పిడప నలేని తెలంగాణా కై అన్ని వర్గాలను సంఘటితపర్చి కొనుటకు పెద్ద భూస్వాములు ముఖ్యంగా దొరవారి అంచగొండతనంలేనటి తెలంగాణా రాష్ట్రం అవిర్భావంకై ప్రతి పత్రికా రచనం కలిగిన సమయం ఆసన్నమైంది

ప్రజాసమితి చేసుకునే బదలాయింపుతో సమస్యలు సంబంధంలేదనేదికూడా స్పష్టపర్చటం ముఖ్యం

కొనసాగిస్తూ యూత్‌లీగ్ తరగి తనవంతు బాధ్యతను నెరవేర్చుటకు సిద్ధమవుతూ తెలంగాణాలోని అభ్యుదయ శక్తులు తెలంగాణాతంత్ర ఘటితమైన ఉద్యమానికిస్వరూప ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము

యస్ వి రాజేశ్వరరావు
వరంగల్

* * *

సంజీవయ్య నాయకత్వం

ఆర్యా!

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి సంజీవయ్య ఆంధ్ర ప్రదేశ్ నూతన నాయకుడుగా రావటం తెలంగాణా ప్రజల అదృష్టం అతను ఇంతకు ముందు మిక్కిలి ప్రముఖంగా ఉన్న కాలములో ఆంధ్ర ప్రదేశ్‌లో ఎటువంటి ప్రాంతీయ భేదాలు లేకుండా గడచినది దాని ప్రభావం ఇందిరాగాంధీ అతనినే ముఖ్యమంత్రిగా నియమించగలదని నమ్ముచున్నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను

జి రమేశ్
కోదాడిగూడెం మండల కాంగ్రెస్ కమిటి మాజీ కోశాధికారి
హైదరాబాద్

* * *

నాగార్జునపల్లిలో చౌక డిపోలకై విజ్ఞప్తి

ఆర్యా

మెదక్ జిల్లా, సంగారెడ్డి తాలూకా పటాన్‌చెరువు పంచాయతి సమితికి చెందిన నాగార్జునపల్లి గ్రామంలోకూడా చౌక డిపోలు ఏర్పాటు చేయడానికి జిల్లా సమితి అధికారులు ఆదేశాలుపంపించినట్లువింటున్నాం

దాని అంతవరకు ఎటి ఏర్పాట్లు చేయనందువల్ల బీదప్రజలు చౌకధరలో బియ్యం లభించక ఎంతో ఇబ్బంది పడుతున్నారు. ఈ సందర్భంగా పైఅధికారులకు విన్నవించుకోవడం జరిగింది

పదుల్యా అధికారులు ఈ విషయంలో శ్రద్ధతీసుకుని బీద ప్రజానీకానికి సౌకర్యం కలిగించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

కె శ్యామ్‌రావు
ఆనందచారి
తొగరపల్లి

* * *

ఇంటర్మీడియెట్ ఫలితాల శాతం

ఆర్యా

"మొన్నటి తెలంగాణ ప్రాంతపు ఇంటర్మీడియట్ పరీక్షాఫలితాలు ఆ ప్రాంత మందలి విద్యావిధానము లోపాన వ్యవస్థను సృష్టము చేయుచున్నవి. ఆంధ్ర ప్రాంత మందు 40% ఫలితాలుండగా తెలంగాణ మందు 17% మాత్రమే వచ్చుట గమనించదగిన విషయము ఇందుకు ప్రధానమైన కారణము యోగ్యులైన ఉపన్యాసకుల కళాశాలలందు లేకుండుటే ఫలితాలు పడ్డు మగిల్చి పలెనిసియెడు నిమిత్తమే అధ్యక్షులు (ప్రొఫెసర్ గ్రాడ్యుయేట్) అధ్యాపకులున్నచోటనే నియమించక స్కూళ్ళలో అసిస్టెంట్ టీచర్లే విద్యాబోధనచేయుట ఇంటర్మీడియట్ వ్యవస్థకు అధికారి పాలన ఉపాధ్యాయమనుకు, లోపమును కలగించినది ఎం. ఎ ఎమ్ ఎస్.సి;ఎంకామ్ వారికే ఇంటర్మీడియట్ పాఠ్యపుస్తకాలకు కొరకులని కొయ్యగా నుండగా స్కూళ్ళలో అసిస్టెంట్ల కెట్టుండంతో వెరుగాలెత్తవలసిన పని లేదు. రెండు సంవత్సరాల సిలబస్‌ను ఒక సంవత్సరములోనే ముగించుటలో ఉపన్యాసకులు పడిన శ్రమ

హైదరాబాదు పిలుపు

సంప్రదించండి
కవిరాజ్
పండిత
దుర్గాదత్త శర్మ
వైద్య రత్నాకర

దీనుడ వ్యాధులకు దీర్ఘమైన చికిత్సలు మరియు ఆరోగ్యము ఇవ్వబడును. ఆయుర్వేదము ప్రకారము సమస్త రకము జ్వరములు, మధుమేహము, పిల్లలు, ఇస్కెమిక్ హార్ట్ డిసీజ్, మ్యాగ్నం వ్యాధులకు ఆంధ్ర, తమిళనాడు, కేరళ, గోవా మైసూరుల నుండి తిరిగి వచ్చుటలో హైదరాబాద్ రాజ్ మహల్ హోటల్ కింగ్ కోఠి రోడ్ ఫోన్ 4 181 సంప్రదించు వేళలు 29-7-71 నేడు ఉ 7.30 నుండి 1-00 గంటలు సా: 4-00 నుండి 7-00 గంటలు పైన తెలిసిన తేదీని వేళలను గుర్తుపెట్టుకొని వారి అమూల్య వైద్య సలహాను పొందండి. రకిత పొందగోరు వేళ వ్రాసుకుండుటకు. విమానములో ప్రయాణించుట

KALPA PHARMACY
NAVARATHNA CHOWK,
JULLUNDUR CITY.

రిజైన్ చెంట్రికు స్వస్తి చెప్పుటకోసం నిరాహారదీక్ష

విద్యుత్ శక్తి బోర్డుకు సిబ్బంది నాయకుని హెచ్చరిక

(ఆంధ్రప్రభ విశేషం)

మహబూబ్‌నగర్ సెప్టెంబర్ 21

మహబూబ్‌నగర్ విద్యుత్ శాఖలోని ఒప్పంద పద్ధతి బేసిస్ కార్మికుల గత కొంతకాలం నుండి పలు సమస్యలపై రాష్ట్ర విద్యుత్ శక్తి బోర్డు సిబ్బంది సంఘం మహబూబ్‌నగర్ శాఖ అధ్యక్షులు కార్యదర్శి శ్రీ ఎ విశ్వనాథన్ అధికారులను కోరారు.

ఈ విధానం మూడు రకాల పోస్టులు అధికారులు సిబ్బందికు నిరసనగా మహబూబ్‌నగర్ విద్యుత్ సిబ్బంది సంఘం గౌరవ అధ్యక్షులు వచ్చే సోమవారం నుండి విద్యుత్ శక్తి బోర్డును హెచ్చరించారు.

ఇరాక్ ఆర్థిక ప్రతినిధి వర్గం ఢిల్లీ రాక

న్యూఢిల్లీ సెప్టెంబర్ 21

ఇరాక్ భారతదేశాల మధ్య వాణిజ్య ఆర్థిక సంబంధాలు మరింతగా పెంపొందింపచేసే విషయమై చర్చలు జరిపేందుకుగాను ఇరాక్ ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల విభాగం సహాయ మంత్రి డాక్టర్ ఫకీర్ అల్ దౌరీ నాయకత్వాన ప్రతినిధి వర్గం ఒకటి ఇక్కడికి వచ్చినది. పాలం విమానాశ్రయంలో ఈ ప్రతినిధి వర్గం సభ్యులకు భారత ప్రభుత్వం విదేశీ వాణిజ్యశాఖ ఉపమంత్రి శ్రీ ఎ సి జార్జ్ స్వాగతం చెప్పారు. ఇరాక్ ప్రతినిధులు మన దేశంలో వారం రోజులపాటు ఉంటారు.

సెప్టెంబర్ 20వ తేదీ నుండి 28వ తేదీ వరకు తెలంగాణా ప్రాంతమంతటా జరిగే బతుకమ్మ పండుగ దృశ్యాలు

వైమానిక దళవస్తు ప్రదర్శనశాల

ఎయిర్ వైస్ మార్షల్ వి శ్రీహరి ప్రారంభోత్సవం

హైదరాబాద్ సెప్టెంబర్ 21

వైమానిక దళం అలాగే శిక్షణ విభాగపు అధినాయకుడు వహిస్తున్న ఎయిర్ వైస్ మార్షల్ వి శ్రీహరి ఇక్కడ హకీంపేట వైమానిక దళ కేంద్రంలో క్రొత్తగా నిర్మించిన వైమానిక దళ వస్తు ప్రదర్శనశాలను నిన్న ప్రారంభోత్సవం చేశారు.

గతంలో వైమానికదళం సాగించిన యుద్ధచర్యలకూ, ఆ చర్యలలో పాల్గొన్న విమానాలకూ సంబంధించిన వివరాలు పదిలపరిచేందుకుగాను ఈ వస్తు ప్రదర్శనశాలను నిర్మించారు. ప్రత్యేకంగా దీనికొరకు నిర్మించిన మూడు స్తంభాలమీద ఒక వాంపైర్ యుద్ధ విమానాన్ని అమర్చారు. ఇనుపకర్రతో తయారుచేసిన ఈ శిక్షణ కేంద్రం నమూనాను కూడా ఇక్కడే ఏర్పాటు చేశారు.

ఇలాంటి వస్తు ప్రదర్శనశాలను అతి స్వల్ప వ్యవధిలో నిర్మించినందుకు ఎయిర్ వైస్ మార్షల్ శ్రీహరి వైమానికదళ కేంద్ర ప్రధానాధికారి వింగ్ కమాండర్ పటేల్‌ను అభినందించారు.

వైమానికదళం సాధించిన విజయాలకు చిహ్నంగా అందుకు సంబంధించిన వివరాలను పదిలపరచి, మందు తరాలవారికి తెలిపేందుకు ఇలాంటి వస్తు ప్రదర్శనశాలలు ఎంతో అవసరమని ఎయిర్ మార్షల్ శ్రీహరి అన్నారు.

రేపు
ఇండియా అంతటి నుండి వచ్చిన
చీరెలు
హైదరాబాద్‌లో ప్రదర్శించబడును

జంట నగరాల్లో ఎన్నడూ ప్రదర్శించబడ్డి గొప్ప చీరెల ప్రదర్శనను నాంపల్లి స్టేషన్ రోడ్, సూపర్ బజార్ ప్రక్కన సి. ఎల్. ఎస్. బుక్ షాపు పైన చీరలు తిలకించవచ్చును

తెలుపు ఆయింట్‌మెంట్
బి-టెక్స్
కామర, దురద, కురుపులు, గజ్జి, మొటిమలు, పుండ్లు, చలితో చెయ్యి కాలు పగుళ్లకు, జంతువుల దేహముమీద గాయములకు వాడిచో అతి తప్పక నయమగును
తయారీదారులు: మహబూబ్ మన్సిల్, హైదరాబాద్

'దీర్ఘకాలంలో బంగ్లా స్వాతంత్ర్యం ఖాయం'

బలప్రయోగంతో ఆధిపత్యం నిలుపుకోవడం అసంభవమని అమెరికన్ ప్రొఫెసర్ల ప్రకటన

న్యూఢిల్లీ సెప్టెంబర్ 21 (యు.ఎన్.ఐ)

"దీర్ఘకాలంలో బంగ్లాదేశ్ ఒక స్వతంత్ర దేశంగా అవతరించడం అనివార్యం అయితే ఆ స్వాతంత్ర్య సాధనకు ఇంకా ఎంత మేర రక్తం ధారపోయవలసి ఉంటుందనేదే ప్రశ్న. స్వాతంత్ర్య సముపార్జన ఆలస్యమైన కొద్దీ ఉద్యమ నాయకత్వం అవామీలీగ్‌నుండి జారిపడిన నేషనల్ అవామీపార్టీ చేతులోకి పోతుందనేది రాజకీయంగా స్పష్టమైనది" అని ముగ్గురు అమెరికన్ మేధావులు తమ పరిశీలనా పత్రంలో పేర్కొన్నారు.

బంగ్లాదేశ్ వివరాలు సేకరించి ఆ పత్రాలను రూపొందించిన ఆ ముగ్గురు మేధావులూ ప్రస్తుతం హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో పని చేస్తున్నారు. ఆ పత్రాలను ఇక్కడ పత్రికా విలేకరులకు అందజేయడమేకాక మన విదేశాంగశాఖ ప్రచార విభాగం ద్వారా విదేశాలలో దౌత్య బృందం చేత అందజేయిందారు.

90 శాతంమేర ప్రజానీకం గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నప్పుడు కేవలం తుపాకితో పట్టణ ప్రాంతాలపై ఆధిపత్యాన్ని నిలుపుకోవడం చూసే వ్యక్తి ప్రాచీనమనేమాట అటుంచి ఆధునిక పాలనా శాస్త్రాల పట్ల కనీస అవగాహన ఉన్నదనడానికే వీలులేదని గత ఎన్నికలే నిరూపించాయి అన్నారు.

యాహ్యాఖాన్ తన సైనిక బలాన్ని తూర్పు బెంగాల్ కండలపై ప్రయోగించడం, అవామీలీగ్ ప్రతిఘటనా శక్తి కోల్పోవడం చూసిన అనంతరమే వారు ఆ విధంగా అభిప్రాయం చెప్పారు.

ఆ ముగ్గురు అమెరికన్ ప్రొఫెసర్ల పేర్లు: ఎడ్వర్డ్ ఎస్ హామన్, రాబర్ట్ డార్మ్‌మన్, స్టీఫెన్ ఎ. మాగ్లిన్.

డిసెంబరులో జరిగిన ఎన్నికలలో నేషనల్ అవామీపార్టీ పాల్గొనలేదు.

కేవలం బలప్రయోగంతోనే పశ్చిమ ప్రాంత ప్రజలపై ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడం అసంభవమని వారు వ్రాసారు.

స్వతంత్ర దేశమైన అనంతరం చైనాతో కొంతమేర వాణిజ్యసంబంధాలు పెట్టుకున్నప్పటికీ, భారత దేశంతో ప్రధానంగా వాణిజ్యము సాగుతున్నంతకాలం చైనా పట్టుకు బదిలోకి బంగ్లాదేశ్ పోయే ప్రమాదం ఉండదని వారు చెప్పారు.

చైనాతో బంగ్లాదేశ్‌కు వాణిజ్య సంబంధాలు ఉన్నా, ప్రస్తుతం పాకిస్తానుకు చైనాకు మధ్యఉన్న పరిమాణంలో మాత్రం ఉండకపోవచ్చునికూడా వారు పేర్కొన్నారు.

అమెరికా సరఫరా చేసే ఆయుధాలవల్ల బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం అలస్యమవుతున్నదనీ అమెరికా ప్రభావం పడిపోయి చివరకు రష్యా లేక చైనా పట్టుకుబదిలోకి బంగ్లాదేశ్ పోయే ప్రమాదం ఉండవచ్చు అమెరికా ఆ విధానాన్ని అనుసరించి ఆ పరిస్థితి తెచ్చుకొన్నప్పుడే బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా అవతరించడం వల్ల అమెరికా శ్రేయస్సుకు భంగం కాబట్టి తుందని ఆ ప్రొఫెసర్లు పేర్కొన్నారు.

వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధనామండలి కార్యక్రమ రచన

జాతీయప్రయోగశాలల డైరెక్టర్లతో డాక్టర్ నాయుడమ్మ సంప్రతింపులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21 (పి టి ఐ)

సర్కార్ కమిటి సిఫారసుల ప్రకారం వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధనామండలి కార్యక్రమాన్ని రూపొందించడానికై జాతీయ ప్రయోగశాలల డైరెక్టర్లతో మండలి క్రొత్త డైరెక్టర్ జనరల్ డాక్టర్ వి. నాయుడమ్మ సంప్రతింపులను ప్రారంభించారు.

కేంద్రప్రభుత్వం నూతనోత్సాహంగా అమోదించిన సర్కార్ కమిటి సిఫారసులపై వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధనా మండలికి జాతీయ ప్రయోగశాలల డైరెక్టర్ల అభిప్రాయాలు అందుతున్నాయి. అక్టోబరు నెల మధ్యనుండి డాక్టర్ నాయుడమ్మ ప్రధానమైన 20 జాతీయ ప్రయోగశాలలను దర్శించుతారు. అక్టోబర్ ఆఖరు వారంలో డైరెక్టర్ల సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

ఉత్తరభారతదేశంలో కొన్ని జాతీయ ప్రయోగశాలలను దర్శించడానికి డాక్టర్ నాయుడమ్మ రేపు బయలుదేరుతున్నారు.

ప్రభుత్వం జాతీయవైజ్ఞానిక సాంకేతిక కమిటిని ఏర్పరచడానికి దానికి సూచికాలపు అధ్యక్షుని నియమించడానికి ఈ వరకే నిర్ణయించినది. ఈ కమిటి వైజ్ఞానిక సాంకేతిక అభివృద్ధికి ఒక పథకాన్ని సిద్ధంచేసి ఏయే అంశాలను ముందుగా చేపట్టాలో ప్రాధాన్యతనిస్తూ నిర్ణయించగలదు.

వైజ్ఞానిక సాంకేతిక విభాగాన్ని ప్రధానమంత్రి సి.సుబ్రహ్మణ్యం నిర్వహించుతున్నారు.

జాతీయ వైజ్ఞానిక సాంకేతిక కమిటిని ప్రభుత్వం త్వరలో నియమించగలదని తెలుస్తున్నది.

'ఛత్రపతి శివాజీ' నాటక ప్రదర్శన

హైదరాబాద్ సెప్టెంబర్ 21

రెవెన్యూబోర్డు కల్చరల్ అసోసియేషన్ బృందంవారు తమ నెల 24వ తేదీన గాంధీభవన్ హాలులో "ఛత్రపతి శివాజీ" అనే చారిత్రాత్మక నాటక ప్రదర్శన జరుపుతారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూబోర్డు ప్రథమ సభ్యుడు శ్రీ ఎస్ భగవాన్‌దాస్ అధ్యక్షత వహిస్తారు. శ్రీమతి ప్రేమీలా భగవాన్‌దాస్ బహుమతి ప్రదానం చేస్తారు.

నాటక ప్రదర్శనానికి శ్రీ ఎస్ వి సుబ్బారావు దర్శకత్వం సంగీత దర్శకత్వం శ్రీ ఎస్ హనుమంతరావు నిర్వహిస్తారు.

ఇదిగో క్రొత్త రెక్సోనా
మీ చర్మమునకు రక్షణ పోషణ ఇస్తుంది!

కారణం, దానిలోనున్న
కేడిల్ ప్లస్- 5 చర్మపు టానిక్‌ల మిశ్రమం

లింటాస్ - RX. 62-140 TL

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

మీ లైంగిక సమస్యలన్నిటికి డాక్టర్ చౌహాన్‌తో సంప్రదించండి.
48 ఏండ్ల అనుభవంగల వీరు నువ్వవిద్య సెక్స్ స్పెషలిస్టులు. మీ వైవాహిక జీవితాన్ని ఆనందమయం చేసుకోండి.
ఒకసారి సంప్రదించి పరిపూర్ణ సంతృప్తి పొందండి. గమనిక: పరమాణు ఔషధములకు బదులు రసములుగాక విద్యుత్ యంత్రాలతోకూడా చికిత్స లేయబడును. సమయములు ఉ 8 నుండి రా 8 గంటల వరకు (ఆదివారంకూడా తెరచి వుంటుంది)
లైఫ్ మెడికల్ హాల్ (స్థాపితం: 1947) ఫోన్: 52287
మొజంజాహీ మార్కెట్, ఫిమియర్ టైర్ లిమిటెడ్ ఎదుట హైదరాబాద్

వచ్చే శనివారం కేరళలో కాంగ్రెస్ మంత్రుల పదవీస్వీకారం

త్రివేంద్రం, సెప్టెంబర్ 21 (యుఎన్ఐ)

కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి కార్యవర్గమూ, లెజిస్లేచర్ పార్టీ సంయుక్తంగా నేడిక్కడ సమావేశమైనాయి. పి సి సి అధ్యక్షునితోను లెజిస్లేచర్ పార్టీతోను సంప్రతించి, మంత్రివర్గ సభ్యులను ఎంపిక చేసుకోవడానికి నాయకుడు శ్రీ కె కరుణాకరన్‌కు అధికారమిచ్చారు.

మంత్రివర్గంలో చేర్చుకోవడానికి ఎంపిక చేసిన కాంగ్రెస్ వారిలో జాబితాను తాను రేపు ఢిల్లీ తీసుకు వెడుతున్నానని పి సి సి అధ్యక్షులు శ్రీ విశ్వనాథన్ విలేకరులకు చెప్పారు. ఒక వేళ జాబితా రేపటికంతా రాకపోతే కాని పక్షంలో శ్రీ కరుణాకరన్ ఆ జాబితాను ఢిల్లీ పంపిస్తారని ఆయన అన్నారు.

విరీత కాలంలో కేరళ మంత్రివర్గం అమలు చేయడానికి ఒక కార్యక్రమాన్ని రూపొందించడానికి ఒక ఉపసంఘాన్ని, పార్టీ వ్యవహారాలకోసం ఒకఉపసంఘాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు.

ఈ నెల 28వ తేదీన తాను ఢిల్లీనుండి తిరిగి వస్తున్నానని అనంతరం కాంగ్రెస్ మంత్రులు ప్రమాణ స్వీకారం చేస్తారనీ శ్రీ విశ్వనాథన్ చెప్పారు.

ఇండియన్ ఆయిల్, సురేష్ మూవీస్ కలిసి ఏర్పాటు చేస్తున్న
ప్రేమనగర్
సినిమా క్విజ్ పోటీలో పాల్గొనండి
ఆకర్షణీయమైన బహుమతులు గెలుచుకోండి

INDIANOIL
పోటీ వివరాలు
హైదరాబాదు, సికింద్రాబాద్,
విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం, నెల్లూరు
ఇండియన్ ఆయిల్ స్టేషన్‌లలో లభించగలవు.

పనామా
ఒక మంచి సిగరెట్టు
మంచి పొగాకుతో మంచి సిగరెట్టు
ఎంతో మంచిది అనందానికి...
ఎంతో మంచిది ఇతరులకు ఇచ్చేందుకు!

గోల్డెన్ టొబాకో కంపెనీ లి., బొంబాయి-56
భారత దేశమందు ఇష్టపరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

ప్రకటన

రాష్ట్రం తెలంగాణ ప్రాంతంలో జిల్లా పరిషత్ ప్రైవేట్ సెకండరీ స్కూళ్ళలో పనిచేస్తున్న, ఇంగ్లీషు కామర్స్, వికక్ష కెమిస్ట్రీ, బాటనీ, జువాలజీ లెక్చరర్ల ఎకనమిక్స్‌లో పోస్టు గ్రాడ్యుయేట్ యోగ్యతలు కలిగివున్న, బి.ఎడ్ అసిస్టెంట్ గ్రేడ్‌లో పనిచేస్తున్న ముస్లిములు గలిగిన ఉపాధ్యాయులు నుండి రాష్ట్రం, తెలంగాణా ప్రాంతంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ లెక్చరర్లుగా తాత్కాలిక నియామకమునకు 11-10-71 తేది సాయంత్రం 5-00 గంటలవరకు అందుబాటు దరఖాస్తుల కోరబడుచున్నవి. సెకండరీ గ్రేడ్ టీచర్ల వర్గంలోను ఇంటర్మీడియట్ గ్రేడ్‌లో తెలంగాణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న పోస్టు గ్రాడ్యుయేట్ యోగ్యతలు కలిగివున్న ఉపాధ్యాయులు కూడా దరఖాస్తు చేయవచ్చును. దరఖాస్తుదార్లు తమ దరఖాస్తులను అధికారద్వారా పంపుచూ దిగువ తెలిపిన వివరముల చేర్చుచు వల్లికి ఇన్‌స్ట్రక్షన్ కాయింట్ డైరెక్టరుకు నేరుగా ఎడ్వాన్సు కాపీలు పంపించవలెను.

1 పేరు
2 పుట్టిన తేది.
3. పదవి, జిల్లా స్కూలు (పోస్టు గ్రాడ్యుయేషన్‌లో తరగతి/డివిజన్ మరియు మాడ్యూల్ కాతంలో విద్యా యోగ్యతలు.)
4 తరగతులు నిర్వహించుటకు యోగ్యత పొందినట్టి మీడియం.
5 ప్రస్తుతం చేస్తున్న సర్వీసు స్వభావం కాయం/ఆమోదించిన పొజిషన్/పొజిషన్/తాత్కాలికము.

నోటు:- దరఖాస్తులు పంపించుటలో జిల్లా పరిషత్ (సైవేట్ మేనేజ్‌మెంట్/జిల్లా విద్యాధికార్లు కాటాను పరిశీలించి: కరెక్టుగా నూరివేయబడ్డ ఉపాధ్యాయుల పని, ప్రవర్తన తృప్తికరంగా వున్నది చేరిది పేర్కొనవలెను. వారు పర్యవేక్షణలో నిర్వహిస్తున్నయెడల జతపరుచవలెను.

డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్

(DIPR: 527)

ఒక సంవత్సరం చిట్యాల-మిర్యాలగూడ మార్గంలో పాలు రవాణా చేయుటకు

టెండరు నోటీసు

చిట్యాల, మిర్యాలగూడ కూలింగ్ కేంద్రంలో దాదాపు నాన్నవుంచి పాలురవాణా చేయుటకు బస్ పాల్ కాన్వాస్, బసకోన్వాస్ బస్ బ్రిక్స్ ఇతర వసతులు కిలోమీటరుకు చేర్చుచు మరియు ముడి పాల సేకరణకు చిట్యాల-మిర్యాలగూడ మార్గంలో పాలసేకరణ కేంద్రాలకు బెళ్ళుటకు అద్దె పాలకు చిట్యాల కూలింగ్ సెంటర్‌కు సరఫరా చేయుటకు సీల్డ్ టెండర్ల కోరుచున్నారు

టెండరు, ప్లాంటు మేనేజర్, సెంట్రల్ డెరీ, ఇంటర్‌గేటెడ్ మిల్క్ ప్రాజెక్టు, హైదరాబాద్-40 కి 1-10-71 తేదీ మధ్యాహ్నం 2-00 గంటల వరకు అందజేయవలెను. సీలు చేసిన కవర్లపైన "ఒక సంవత్సరానికి చిట్యాల - మిర్యాలగూడ మార్గంలో పాలు రవాణా చేయుటకు టెండర్లు" అని పేర్కొనవలెను. టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 3-00 గంటలకు తెరువబడును. సేకరణ కేంద్రాల మారుస్తుంటే నియమ నిబంధనలతోను టెండర్ ఫారాలు మిల్క్ ప్రొక్యూర్‌మెంట్ ఆఫీసర్, లాలాపేట హైదరాబాద్ - 40 నుండి 1-10-71 తేదీ మధ్యాహ్నం 1-00 గంట వరకు పనిచేయుచున్న పోస్టు గార్డులు ఉచితంగా పొందగలరు. ఈ ప్రకటన తృప్తికరంగా పనిచేయని టెండరు తిరస్కరించబడును. సేకరణ కేంద్రాల మారుస్తుంటే నియమ నిబంధనలతోను టెండర్ ఫారాలు మిల్క్ ప్రొక్యూర్‌మెంట్ ఆఫీసర్, లాలాపేట హైదరాబాద్ - 40 నుండి 1-10-71 తేదీ మధ్యాహ్నం 1-00 గంట వరకు పనిచేయుచున్న పోస్టు గార్డులు ఉచితంగా పొందగలరు. ఈ ప్రకటన తృప్తికరంగా పనిచేయని టెండరు తిరస్కరించబడును.

(సం.) ఎమ్. పూర్ణచంద్రరావు
ఫ్లాంట్ మేనేజర్.

(DIPR: 525)

కావలెను

ఉన్నత పాఠశాల గిరిజనులకు తెలుగు బోధించుటకు గల అర్హతలతో ఇద్దరు ఎలుగు ఎంపికలు లేదా ఉపాధ్యాయుల కావలెను అనుమతించు అలవెన్సులతో గేదర్ 16-2-10 హైదరాబాద్ కాలనీ, న్యూ పొగ్రెస్సివ్ హైస్కూల్ లో 28-9-71 తేదీ ఉదయం 11-30కు ఇంటర్వ్యూకు అవసరమైన యోగ్యతా పత్రాలతో పోటీకు కావలెను

గౌరవకార్యదర్శి
ఆర్-59 6

సి.పి.డబ్ల్యు.డి హైదరాబాద్

హైదరాబాద్‌లో సి ఆర్ సి ఎఫ్ గ్రూప్ సెంటర్‌కు నివాస గృహాల నిర్మించుటకు ఎస్ హెచ్: 240 టైప్- II క్వార్టర్లకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హైదరాబాద్ సెంట్రల్ డివిజన్ నెం II సి పి డబ్ల్యు డి నెం: 1-10-17 అశోక్‌నగర్ హైదరాబాద్-20 వారు టెండరు తేదీని 20-9-71 నుండి 1-10-71 వరకు పొడిగించారు

అంచనా విలువ: రు: 25 75 922/-
దరావతు: రు: 24.090/- టెండర్ ఫారం: రు: 15/- చెల్లించి 28-9-71 వరకు పొందవచ్చును. ఇతర నిబంధనలు మామూలే ఇతర వివరాలకు 22-9-71 తేదీ ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి

davp: 635(856)/71

సి.పి.డబ్ల్యు.డి. హైద్రాబాద్

వెలాగలో ఐ ఎస్: 1554-1961 (పార్ట్ 1) మరియు 8 1/2 కోర్ 60 చ. ఎమ్. ఎమ్ 10 మీటరు సవరించినతేదీ వరకు కాయవరా మొత్తంపినిషీటెడ్‌లో పనిని సింగిల్ గాల్వనైజ్డ్ స్టీల్ వైర్ (స్ప్రింగ్ అర్మేచర్ ఇన్నర్ షీట్‌లో పనిని పిల్లర్ కోటెడ్‌లో అల్యూమినం కండక్టర్ వేయుటకు పనిని ఇన్సులేటెడ్ స్టాండర్డ్ 1100 వోల్ట్స్ అండర్ గ్రౌండ్ కేబుల్ సరఫరాకు రాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) సెంట్రల్ ఎలక్ట్రికల్ డివిజన్, సి పి డబ్ల్యు డి 6-9-186 బావర్చోర్, హైదరాబాద్‌వారు దూస్తి కిలో కాటేషన్ 24-9-71 వరకు కోరుచున్నారు ఏవైన కావలసిన ఇతర వివరాలు పనపేర్కొన్న వారి కార్యాలయం నుండి పొందవచ్చును లేదా 15-9-71 తేదీ ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవచ్చును

DAVP: 635(808)/71

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఆర్కియాలజీ మ్యూజియంల డైరెక్టర్ కార్యాలయం హైదరాబాద్.

వేలం ప్రకటన

గోల్కొండ కుతుబ్‌షాహి గారెన్ లో నుమారు 47 చింతచెట్లు, 800 రేగుచెట్లు గలవు ఈచెట్ల పండులను యీ సీజన్‌కు పైన పేర్కొన్న గార్డెన్లలో డిప్యూటి డైరెక్టర్ ఇన్‌చార్జి లేదా అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్కియాలజీ మ్యూజియంలు వారు ఆవరణలో 4-10-1971 తేదీ సాయంత్రం 4-00 గంటలకు బహిరంగ వేలం వేయుదురు. పాటలోపాల్గొనదలచిన ప్రతివారు వేలం ప్రారంభమునకుపూర్వం రు. 100/- దరావతు చెల్లించవలెను. యీ ప్రకటన గెలుపొందిన పాటదార్లకు తిరిగి ఇవ్వబడును అభిలాషగలవారు తదుపరి వివరాలకు డిప్యూటి డైరెక్టర్ ఇన్‌చార్జి ఆర్కియాలజీ మ్యూజియం వారిని సంప్రదించవచ్చును.

డి వి. నారాయణమూర్తి
డిప్యూటి డైరెక్టర్ ఇన్‌చార్జి

(DIPR: 528)

హక్కుభుక్తి నోటీసు

గోషామహాలు గుర్రపు శాలయందున 24 సెప్టెంబరు, శుక్రవారము (24-9-1971) న 11-30 నిలకు సిటీ పోలీసు గుర్రముల హక్కుభుక్తి జాబితా (3) గుర్రముల వివరములు ఈ దిగువన పేర్కొనబడినవి:-

క్రమ.	గుర్రం.	పేరు	లింగము	వయసు	రంగు
1.	17	"తపా"	పుట్టుక	11 సం:	డన్
2.	30	"సరోజ"	"	10 సం:	డార్క్ బ్రౌన్
3.	35	"విజిలి"	"	19 సం:	బెస్టెనట్

హక్కుభుక్తి మార్పులేక రద్దుచేయ మరియు వివరి ఒప్పందము నిర్ణయించు అధికారము ఈ క్రింద సంతకము చేసిన ఉద్యోగికి కలదు.

శ్రీయుత ఏ ఎస్. దయాన్
ఐ పి ఎస్.
డిప్యూటి కమిషనర్ ఆఫ్ పోలీసు
సి ఏ ఆర్. హెడ్‌క్వార్టర్లు
పేట్లాబురుజు హైదరాబాద్ ఆం.ప్ర.

స్వర్గీయ విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా "భారత రైల్వేల ఆధునీకరణ"పై దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ థామస్ టి ఇంజనీర్స్ ఇన్‌స్టిట్యూట్‌లో ఇటీవల ప్రసంగించినప్పటి దృశ్యం.

జూనియర్ కళాశాలలలో సీట్ల కొరత ఉండదని డి. పి. ఐ. స్పష్టీకరణ

(ఆంధ్రభూమి వార్తలు)

హైదరాబాద్ సెప్టెంబర్ 21

ఉపాధ్యాయ శిక్షణ కోర్సులలో ప్రవేశానికి ఇంటర్‌మీడియట్ కనీస యోగ్యతగా పరిగణించరాదని ఉపాధ్యాయ శిక్షణ కళాశాలను జూనియర్ కాలేజీ అప్‌గ్రేడ్ చేసిన అని వ్యవహారం చుట్టారని డి.పి.ఐ. తెలిపారు

నాటుసారా అమ్మకం తగాదాలో ఇద్దరికి గాయాలు

(ఆంధ్రభూమి వార్తలు)

హైదరాబాద్ సెప్టెంబర్ 21

కిరాణాలు నడిపే గుడ్డివీధుల్లో గానుములో గత అదివారంనాడు నాటుసారా అమ్మకంపై పెట్టిన తగాదాలో ఇద్దరు వ్యక్తులు గాయపడినారు

ఇక్కడికి అందిన అధికారిక సమాచారాన్ని అనుసరించి తొమ్మిది మంది ఉపాధి కులు మొదలయిన ఆయుధాలతో ఆ ఇద్దరిపై దాడి చేశారని తెలుస్తున్నది. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకొన్నారు. దర్యాప్తును ప్రారంభించారు

తూర్పు గోదావరి జిల్లా గిరిజనులకు ఉపాధి పథకం

(ఆంధ్రభూమి విలేకరి)

కాకినాడ సెప్టెంబర్ 21

తూర్పు గోదావరి జిల్లాలో చేపట్టిన ఉపాధిపథకాన్ని వచ్చేకాలంలో ప్రతికుటుంబం నుండి ఒక్కొక్కరికి వ్యక్తి పాల్గొనేట్టు చూడవలసిందిగా జిలాకలెక్టరు శ్రీ ఎలీ. మాల కొండయ్య గిరిజనులను కోరారు.

ఇటీవల ఇక్కడ ఏర్పాటయిన రాజమండ్రి గిరిజన వంటాయతీ సమితి సమావేశంలో మాట్లాడుతూ, ఈ పథకం వల్ల ఒక్కొక్కరికి రోజుకు మూడు రూపాయల కూలీ లభిస్తుందని ఆయన అన్నారు

ఈ సంవత్సరం సమితి ప్రాంతంలో హరిజనులు, గిరిజనుల కోసమే 160 గృహాలు నిర్మించనున్నట్టు ఆయన తెలిపారు ఇళ్ల నిర్మాణానికై ఒక్కొక్కరికి 1,800 రూపాయల వంతున రుణాలు పంపిణీ చేస్తారు

సమితి ప్రాంతంలో తేయాకు, కోకో, రబ్బరు తదితర తోటల పెంపకానికి సంబంధించిన వివరాలు గురించి సమావేశంలో చర్చించారు.

కె. ఎల్. రావు పర్యటన కార్యక్రమం

భారత ప్రభుత్వ నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె ఎల్ రావు ఈ నెల 22వ తేదీన కలకత్తానుండి విమానంలో బయలుదేరి మధ్యాహ్నం 1-30 గంటలకు నిజామాబాద్‌కు వస్తారు. ఆయన 23వతేదీన అక్కడ నుండి విమానంలో విజయవాడ వెళ్ళి అక్కడ నుంచి ఈనెల 26వతేదీన రైలులో బయలుదేరి ఉదయం 8-30 గంటలకు సికింద్రాబాద్ వస్తారు కేంద్ర మంత్రి డాక్టర్ కె ఎల్. రావు ఆ రోజునే ఇక్కడ నుంచి సాయంత్రం 5-25 గంటలకు విమానంలో ఢిల్లీ వెళతారు.

నగరానికి ప్రముఖుల రాకపోకలు

భారత ఉపరాష్ట్రపతి శ్రీ జి యస్ పాఠక్ 22న ఐ ఎ యస్ విమానంలో ఢిల్లీ నుండి బయలుదేరి హైదరాబాదు వస్తారు. ఆయన సెప్టెంబరు 25న సాయంత్రం 4 గంటలకు విమానంలో బెంగుళూరు వెళ్ళారు. ఆయన హైదరాబాదులో రాత్రి బసచేసారు

* * *

కేంద్ర రైల్వేశాఖ మంత్రి

రైల్వేశాఖ మంత్రి శ్రీ కె హనుమంతయ్య 24న విమానంలో ఢిల్లీ నుండి బయలుదేరి హైదరాబాదు వస్తారు అదేరోజు ఆయన రైలులో గుంటూరు వెళ్ళారు ఆయన తిరిగి 26న బెంగుళూరు నుండి విమానంలో ఢిల్లీ వెళ్తారు ఆయన ఢిల్లీ వెళ్ళేముందు బేగంపేట మార్గంగా బయలు దేరుతారు. ఆయన హైదరాబాదులో సాయంత్రం 4-45 గంటలనుండి 5-25 గంటలవరకు ఉంటారు హైదరాబాదులో ఆయన లేక్‌వ్యూ అతిథి గృహంలో బస చేస్తారు

* * *

పెట్రోలియంశాఖ మంత్రి

పెట్రోలియం, కెమికల్స్‌శాఖ మంత్రి శ్రీ పి సి సేఠీ 21న విమానంలోఢిల్లీ నుండి బయలుదేరి హైదరాబాదు వస్తారు మరునటి రోజు ఆయన విమానంలో మద్రాసు వెళ్ళారు ఆయన హైదరాబాదులోని లేక్‌వ్యూలో అతిథి గృహంలో బస చేస్తారు

* * *

మహారాష్ట్ర మంత్రి

మహారాష్ట్ర వక్ఫ్, ప్రజారోగ్య శాఖ మంత్రి డా రఫీక్ జకారియా, 23నవిమానంలో బొంబాయి నుండి బయలుదేరి హైదరాబాదు వస్తారు తిరిగి ఆయన 26న విమానంలో ఢిల్లీ వెళ్ళారు ఆయన హైదరాబాదులో లేక్‌వ్యూ అతిథి గృహములో బసచేసారు

* * *

మైసూరు గవర్నరు

మైసూరు గవర్నర్ 24న బెంగుళూరు నుండి విమానంలో బయలుదేరి హైదరాబాద్ వస్తారు. తిరిగి ఆయన 26న విమానంలో బెంగుళూరు వెళ్ళారు ఆయన హైదరాబాద్ రాజ్‌భవన్‌లో శ్రీ నిద్దార్థన్ శ్రీరామ్. సి 8-1089 ఎ కే వెంకటు తనవంతులో బసచేస్తారు.

తెలంగాణా పద్మశాలి యువజన సంఘం

హైదరాబాద్, సెప్టెంబర్ 21

చిక్కడపల్లిలో తెలంగాణా పద్మశాలి యువకుల సమావేశం గతఆదివారంనాడు డాక్టర్ కె సత్యనారాయణస్వామి అధ్యక్షతన జరిగింది

తెలంగాణా ప్రాంతానికి పద్మశాలియువజనసంఘం అవసరమని సమావేశంలో గుర్తించి "తెలంగాణా యువజనసంఘం" అనే పేరుతో ఒక సంఘాన్ని స్థాపించారు తాత్కాలిక కార్యవర్గానికి ఈ క్రిందివారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

అధ్యక్షుడు: శ్రీ ఈపూరి జగదీశ్వరయ్య, (సికిందరాబాద్), ఉపాధ్యక్షులు శ్రీ పి శ్రీనివాసులు, (హైదరాబాద్) శ్రీ పున్నయల్లప్ప (కరీంనగర్), ప్రధాన కార్యదర్శి శ్రీ వనమ శ్రీశైలం (సికిందరాబాద్), సహాయ కార్యదర్శి శ్రీ గాలి ఉమామహేశ్వరం (సికిందరాబాద్) కోశాధికారి శ్రీ గుంటక రాజారాం (హైదరాబాద్)

మరి 11 మంది సభ్యులు

అఖిలభారత పద్మశాలి మహాసభ నియమాలకు అనుగుణ్యంగా పద్మశాలి జాతి సంక్షేమానికి సమావేశంలో తీర్మానము ఆమోదించారు

కోమాళ్ళ హైస్కూల్ విద్యార్థి సంఘం

వరంగల్, సెప్టెంబర్ 21

జనగామ తాలూకా కోమాళ్ళగ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘం కార్యవర్గానికి పేరెంట్స్ కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీ కె కిస్సారెడ్డి అధ్యక్షతన ఈ క్రింది వారు ఎన్నికైనారు

అధ్యక్షుడు: ఎ లక్ష్మీనారాయణ, కార్యదర్శి: బి వేంకటేశం, సాహిత్య కార్యదర్శి: డి. శరత్‌బాబు సాంస్కృతిక కార్యదర్శి టి. రవిప్రసాద్, ఆటల కార్యదర్శి: జి. వెంకటేశ్వర్లు.

హైదరాబాద్ జూనియర్ చేంబర్‌లో నలుగురు ప్రముఖులకు సభ్యత్వం

(ఆంధ్రభూమి వార్తలు)

హైదరాబాద్ సెప్టెంబర్ 21

హైదరాబాద్ జూనియర్ చేంబర్‌నలు గవర్నర్ చార్టర్ నైట్ సందర్భంగా గౌరవ సభ్యత్వాన్ని ఇచ్చి నలుగురు ప్రముఖులను గౌరవించారు ఆ నలుగురు నరోజినీదేవికంటి అస్పత్రి నూపరింటెండెంట్ డాక్టర్ వి శివార్జున, ప్రముఖ సంఘ సేవకురాలు శ్రీ ఠాగా కళేపాలాన సభ్యురాలు, ప్రభుత్వ అధికార భాషల అమలుకు పేరు గడించిన జస్టిస్ సీతారాం ఏస్ వి మిశ్రా

ఈ కార్యక్రమం గతరాత్రి పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగినది

బార్బర్ నైట్ ఉత్సవాలలో పాల్గొన్న వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ టి పుల్లారెడ్డి ప్రసంగించారు

ప్రత్యేక చర్యలకై బోధన్ చక్కెరఫ్యాక్టరీ కార్మికుల ధరణం

(ఆంధ్రభూమి వార్తలు)

నిజామాబాద్, సెప్టెంబరు 21

బోధన్ శక్కర్‌నగర్‌లోని నిజామ్ చక్కెర ఫ్యాక్టరీ ఉద్యోగుల కార్మికుల సాధారణ సరాహారదీక్ష వంటి ప్రత్యక్ష చర్యలకు పూనుకోవాలని ఐ ఎన్ టి యు సి కి అనుబంధంగా ఉన్న ఫ్యాక్టరీ సంపాయీస్ యూనియన్ నిర్ణయించింది

పంచ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో జపాన్‌కు 12 పతకాలు

లిమా (పెరు) సెప్టెంబర్ 21 (ఏ పి)

ఇక్కడ జరుగుతున్న పంచ వెయిట్‌లిఫ్టింగ్ బాంపియన్‌షిప్ పోటీలో జపాన్ 4 స్వర్ణపతకాలు, నాలుగు రజత పతకాలు 4 కాంస్యపతకాలు సంపాదించి అగ్రస్థానం సంపాదించింది పోలెండ్‌కు 4 స్వర్ణపతకాలు 2 రజత పతకాలు ఒక కాంస్యపతకం దక్కాయి 2 స్వర్ణపతకాలు, ఒక రజతపతకం, హంగరీకి ఒక స్వర్ణపతకం, 3 రజత పతకాలు ఇరానికు ఒక్కొక్క రజత స్వర్ణపతకాలు, ఆస్ట్రేలియాకు కొలంబియాకు ఒక్కొక్క కాంస్యపతకం లభించాయి.

* * *

ఇంగ్లండ్ క్రికెట్ విజేతలకు బోనస్

బొంబాయి, సెప్టెంబరు 21 యుఎన్ఐ

ఇంగ్లండ్‌లో విజయం సాధించివచ్చిన భారత క్రికెట్ క్రీడాకారులకు బోనస్ ఇస్తారని తెలుస్తున్నది

అయితే బోనస్‌గా ఎంతఇవ్వాలన్నది 26వ తేదీన కలకత్తాలో జరిగే క్రికెట్ కంట్రోల్‌బోర్డు సమావేశంలో నిర్ణయిస్తారు.

వెస్టిండీస్‌పై విజయం సాధించిన సందర్భంగా క్రికెట్ క్రీడాకారులందరికీ లోగడ బోనస్ ఇచ్చారు

* * *

పోలీసు జమేదార్ ఆర్. కె. యాదవ్‌కు రాష్ట్రపతి అవార్డు

న్యూఢిల్లీ సెప్టెంబరు 21 (యు ఎన్.ఐ)

సి ఆర్. పి 37వ బటాలియన్‌కు చెందిన జమేదార్ శ్రీ ఆర్ కె యాదవ్ తన విధులను ఉత్తమంగా నిర్వహించి ధైర్యసాహసాల ప్రదర్శించినందుకుగాను పోలీసు మెడల్‌ను రాష్ట్రపతి బహుకరించారు.

* * *

క్రికెట్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రెస్ట్ ఆఫ్ ఇండియా మధ్య పోటీలు

అహమదాబాద్ సెప్టెంబర్ 21 (యు ఎన్ ఐ)

ఇక్కడ జరుగుతున్న సేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎలెవన్ రెస్ట్ ఆఫ్ ఇండియా ఎలెవన్, జట్ల మధ్య ఇక్కడ జరుగుతున్న క్రికెట్ మ్యాచ్ డ్రా అయింది.

ప్రజాసమితి నాయకత్వంపై వరంగల్ కరీంనగర్ విద్యార్థుల ఆగ్రహం

హైదరాబాద్ సెప్టెంబరు 21

అధికార కాంగ్రెస్‌లో విలీనం కావాలని ప్రజాసమితి గ్రేడ్ కార్యకర్తలు పట్టుపడుతున్నారు. ఇదివరకే ప్రజాసమితి ప్రతినిధులైన విద్యార్థులు వరంగల్ లోనూ, కరీంనగర్‌లోనూ ఊరేగింపులు నమావేశాలు జరిపారు. ప్రస్తుత రాష్ట్రం కోరుతూనా రినామా చేసి ఎన్నికైన శాసనసభ్యులు పార్టీమారుతూ సభ్యులు కాంగ్రెస్‌లో చేరిపోతుంటే తమ సభ్యత్వానికి రాజీనామాలను తరగ ఎన్నికలు కావాలని డిమాండ్‌లో కొంటు

కరీంనగర్‌లో విద్యార్థులు నిన్న తరగతులను బహిష్కరించి మంత్రి జైపాల్‌రెడ్డి గడ్డబొమ్మను కరీంనగర్ నియోజకవర్గం నుండి ప్రజాసమితి టికెట్ పై పోటీచేసి సభ్యుడుగా ఎన్నికైన సత్యనారాయణరావు గడ్డబొమ్మను కరీంనగరం వద్దకాంగ్రెస్ అని అర్థం వచ్చేలా డాక్టర్ చెన్నారెడ్డి నక్షత్రాలు నిర్వహించారు నక్షత్రాలని నినాదాలు తగిలించి చివరకు వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయం ఎదుట ఉరివేసి దహనం చేసారు ఆ తరువాత అక్కడ జరిగిన బహిరంగసభలో విద్యార్థినాయకులు పాల్గొనగా మహోద్వేగంతో ముగ్ధులయిన ఆ ఇద్దరు తెలంగాణా పౌరులు ఆత్మబలిదానం చేయగా ప్రజాసమితిలోని డాక్టర్ చెన్నారెడ్డి మొదలగువారి కుట్రలు అర్థమయినికి, తెలంగాణా ప్రజలకు ద్రోహం చేసి పదవులకోసం అధికారం కోసం కాంగ్రెస్‌లో ప్రజాసమితిని కలిపివేయడం హేయమని అన్నారు

ప్రత్యేక రాష్ట్ర నినాదం అధారంగా గెలిచిన ప్రజాసమితి శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు ఈ దోహాన్ని ప్రజలు ప్రత్యేక రాష్ట్ర సాధనకై కృషి చేయాలని లేని పక్షంలో తమ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వాలని ఈ సమావేశంలో ఆమోదించిన ఒక తీర్మానంలో కోరారు

శ్రీ సి హెచ్ రమాపతిరావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు కాలేజి విద్యార్థిసంఘం అధ్యక్షుడు శ్రీ బి గోపాల్ రెడ్డి, ప్రధానకార్యదర్శి శ్రీ ఎస్ వి నోహర్, సంయుక్త కార్యదర్శి పేక్ అబూబకర్ విద్యార్థి కార్యాచరణ సమితి నాయకుడు శ్రీ వి భూపతిరెడ్డి శ్రీ యం. ప్రభాకర్ శ్రీ కె రామచంద్రం శ్రీ కన్నయ్య శ్రీ యం సత్యనారాయణ శ్రీ యం అంజయ్య పాలేరు, పి సత్యనారాయణ, రమణయ్య ప్రభృతులు వక్తలుగా పాల్గొన్నారు

వరంగల్ విద్యార్థుల నిరసన

వరంగల్‌లో నేడు వివిధ కాలేజీల విద్యార్థి సంఘాల ప్రతినిధులు సమావేశమై కాంగ్రెస్‌లో ప్రజాసమితి విలీనం పట్ల నిరసన తెలియజేసేలా ఒక తీర్మానం ఆమోదించారు

ప్రత్యేక రాష్ట్ర నినాదం మూలంగా ఎన్నికయిన ప్రజాసమితి శాసన సభ్యులు పార్లమెంటు సభ్యులు ఇప్పుడు ఈ నినాదానికి తిలోదకాలిచ్చి కాంగ్రెస్‌లో కలసిపోయినందుపల్ల వారు తమ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వాలని ఈ తీర్మానంలో కోరారు

కొందరు నాయకులు వారి అనుచరుల స్వార్థం కోసం కాంగ్రెస్‌లో కలిసిపోయి నంతమాత్రాన ఉద్యమం ఆగదనీ ప్రత్యేక రాష్ట్రం సాధించే వరకు విద్యార్థులు ఉద్యమము కొనసాగించి తీరుతారని ఈ తీర్మానంలో పేర్కొనబడింది

భువనగిరి విద్యార్థి నాయకుని నిరసన

బ్రహ్మానంద రెడ్డి మొదలగు ఆంధ్ర పాలకులు చేసిన అన్యాయంవల్ల తెలంగాణా ప్రజలకు ఇప్పుడు డాక్టర్ చెన్నారెడ్డి చేసిన ద్రోహం మోరమైనదనీ భువనగిరి విద్యార్థి కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ కట్టా ముకుందరెడ్డి అన్నారు

ప్రత్యేక రాష్ట్ర సాధనకొరకు తెలంగాణా ప్రజలు విరోధిలాగా సాగిస్తున్న ఉద్యమానికి నాయకత్వం వహించమని మాకు తమే అయిన కోరడం జరిగింది కాని అనకు ఆశయాన్నే అమ్ముకొనే హక్కు ఆయనకెక్కడిదని శ్రీ ముకుందరెడ్డి ప్రశ్నించారు

ఉద్యమ లక్ష్యాన్ని తాకట్టుపెట్టి తన స్వార్థం గడుపుకో జూస్తున్న ప్రజాసమితి నాయకులను నివారించిన ప్రత్యేక రాష్ట్ర లక్ష్యానికి కట్టుబడి ఉన్న విద్యార్థులను గుండాలని దోహదాని ఈ నాయకులు నిందించడం హేయమని ఆయన అన్నారు

ఈ ద్రోహంతో విద్యార్థులకు సంబంధంలేదు

తెలంగాణా ప్రజలకు ఇప్పుడు జరిగిన ద్రోహంతో విద్యార్థులెవరికి సంబంధం లేదనీ, అవకాశవాదులైన వృత్తి రాజకీయ నాయకులు వారి అనుచరులు మాత్రమే ఈ పాపానికి ఒడిగట్టినారని నిజామాబాద్ విద్యార్థి కార్యాచరణసమితి అధ్యక్షుడు శ్రీ టి డి గౌరీశంకర్ సంయుక్త కార్యదర్శి శ్రీ శంకర్‌రావు ఒక ప్రకటనలో అన్నారు

నిజామాబాద్‌లో హైస్కూలువిద్యార్థులు శాసనసభ్యుడు జాగంశ్రీనివ్వ అధ్యక్షతన సమావేశమై కాంగ్రెస్‌లో ప్రజాసమితి విలీనంచర్యను సమర్థించారని వెలువడిన వార్తను ఈ ప్రకటనలో ఖండించారు అనలు అటువంటి సమావేశమే జరుగలేదనీ ప్రత్యేక రాష్ట్రవాదియైన ఏ విద్యార్థి ఇటువంటి పొరపాటుకి తలపడరని వారు అన్నారు.

తెలంగాణా ఉద్యమం పోరాటమైన నాడు సమిష్టిగా తెలంగాణా స్వాతంత్రేచ్ఛ అలముకొని ఎత్తుగడలను దృష్టిలో ఉంచుకొని నేడు కాంగ్రెస్‌లో చేరని ప్రజాసమితి నాయకులు అనేకులు చరిత్ర పాఠాలు పాఠాలు బయటపడ్డ నీడలో అరణ్యంలో కుర్చొని ప్రత్యేకతా అంశాలు కలసిపోయాయని నమ్మించుకున్న ఈ పెద్దలకు తెలంగాణా ప్రజలు ప్రత్యేకంగా బుద్ధిచెప్పాలని అధికారం అక్కడ ఉందని శ్రీ గాలి శంకర్ రావు అన్నారు

హైస్కూలు విద్యార్థి నాయకుల విమర్శ

తెలంగాణా ప్రజాసమితిని అధికార కాంగ్రెస్‌లో విలీనం చేయడం తెలంగాణా ప్రజలకు తీవ్ర అవమానకరమని తీరని లోటు అని హైస్కూలు విద్యార్థి నాయకుల త్రిసభ్యులు జి నర్సింగరావు ఏయస్ అనంద్ టి అంగదరావు అన్నారు. రాజకీయ ప్రకటనలో విపరీతం జరిగింది.

తెలంగాణా ప్రజాసమితి పార్లమెంటు సభ్యులు బహిరంగ సభలలో ప్రత్యేక తెలంగాణా సాధించేందుకు విశేషించి రామారావు వేలాది ప్రజల ముందు ప్రకటించిన ప్రజాసమితి పార్టీమెంటు సభ్యులు కాంగ్రెస్‌లో చేరిన పక్షంలో ప్రజలు తీవ్రమైన ఏమైనదని వారు ప్రశ్నించారు.

నెలరోజుల తరువాత తిరిగి ఉద్యమం

వచ్చే నెల 4వ తేదీన సెలవుల్లో పూర్తయ్యాక కాలేజీ ఆ తరువాత తరగతి గదులలో తీవ్రతరం చేయాలని విద్యార్థి కార్యాచరణ సమితి అధ్యక్షుడు శ్రీ వి. రాజేందర్ హైస్కూలు విద్యార్థులకు పిలుపునిచ్చారు

ఏ పి "తెలంగాణా నినాదం ఇచ్చి నందువల్ల నాయకులైన శ్రీ ఎలిశాలపూర్ ఇప్పుడు తాను పార్టీమెంటు సభ్యులైన తరువాత సమస్యలు అయిపోయాయని కాంగ్రెస్ పార్టీలో చేరి పోయారు ఇప్పుడు తూతా ప్రత్యేక రాష్ట్ర నేపథ్యం పోరుబాట్నావని చెప్పుకోవడం ఇంతకంటే ప్రజల అవకాశవాదం, ఆత్మవంచన మరొకటి ఉండదని శ్రీ రాజేందర్ అన్నారు.

ప్రజాసమితి ఆశయం కేవలం నందరెడ్డి గద్దెదించడం మాత్రమే ప్రత్యేక రాష్ట్రసాధన అనలేకాదనీ రుజువయినదనీ పీపుల్స్ పార్టీ నాయకుడు శ్రీ వి శ్రీ పిరారెడ్డి అన్నారు

నోబుల్ బహుమతి గ్రహీత సెఫరిస్ మృతి

పారిస్ సెప్టెంబర్ 21 (యు ఎన్ ఐ)

నోబుల్ బహుమతి పొందిన కవి జార్జ్ సెఫరిస్ నిన్న డబుల్ నిమోనియా వ్యాధి గురై పోయిన్పల్ల వారు తమ నివాసంలో వయస్సు 71 సంవత్సరాలు. 1963లో సాహిత్యానికి నోబుల్ బహుమతిని పొందారు.

వ్యాపార సరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

మెసర్స్ కె జయప్రకాశ్‌రావు అండ్ కంపెనీ

21.9.71

తెల్లజొన్నలు	110-00	118-00
రవ	108-00	112-00
పచ్చ "

కావలె

జేబీ ఎంబ్రాయిడరీ పనికి పనిమనుషులు కావలెను

దరఖాస్తులు బాక్స్ నెం. ఎ టి-27 కేరఫ్: ఆంధ్రభూమి.

(TRUPIX)

దసరా సమీపిస్తున్నది

మీ కార్పెట్, రగ్గులను కిచర్లు సోఫా సెట్ డ్రై క్లీనింగ్ రీ—డైయింగ్ & రిపేరు తొడుగులను

విదేశంలో క్లీనింగ్ మాడా నిరూపిస్తాము మా ఏరియాలలో ఎక్కడ దొరకని లేదా పాడ్ అయినట్లయితే సంప్రదించండి

ఫ్రెంచ్ సర్వీస్ ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్

(A.A.)

భారీ వస్తువులను ఎత్తాలా?



హెచ్చుస్థాయికి పోయిన్ లిమిటెడ్ వారి విలువైన వస్తువులపైన సంపూర్ణ ఎత్తే పరికరాలలో ఇవ్వబడినవి.

ఇక్కడ ఉన్నవి నుండి 3 టన్నుల ఎలక్ట్రిక్ హాయిస్టులు
ఇక్కడ ఉన్నవి నుండి 20 టన్నుల వైర్ తాళ్ళ హైడ్రాలిక్ జాకులు
ఇక్కడ బాల్ బేరింగ్ ట్రాలీలు, గేర్డ్ ట్రాలీలు మరియు పుల్ థ్రూ ట్రాలీలు

స్టాక్: మారి 24 గంటలలో ఎగుమతి కొరకు ఇవ్వబడినవి కలవు. ఇతర వివరాలకు రాయండి.

ఇండో ట్రాయింట్.

నాథుబాయ్ & కంపెనీ.
సికింద్రాబాద్ రోడ్, సికింద్రాబాద్

చైనా సభ్యత్వం, పశ్చిమాసియా సమస్యలకు సమితిలో ప్రాధాన్యం

జనరల్ అసెంబ్లీలో బంగ్లాదేశ్ విషయం కూడా ప్రముఖంగా ప్రస్తావనకు వచ్చే సూచన

ఐక్యరాజ్యసమితి. సెప్టెంబర్ 21 (ఎ పి పి టి ఐ)

ఐక్యరాజ్యసమితిలో చైనా సభ్యత్వ విషయమే జనరల్ అసెంబ్లీ చర్చనీయాంశంలో ప్రధానమైనదనన్నటికీ, పశ్చిమాసియా సమస్య ఇంకా క్లిష్టమైనదిగా పరిణమించవచ్చని భావిస్తున్నారు

భూటాన్, బహరైన్ కాతార్ లకు కొత్తగా సభ్యత్వం లభించడంతో ఇప్పుడు జనరల్ అసెంబ్లీలో మొత్తం 131 దేశాలు పాల్గొంటాయి ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశాలనేడు ప్రారంభమవుతున్నాయి

వచ్చే సంవత్సరం పాటు వదవిలో ఉండి, నేటి నుండి డిసెంబరు 31వ తేదీన వదవీ విరమణ చేయనున్న ఉథాంట్ స్థానేసమితి ప్రధాన కార్యదర్శి పదవికి అభ్యర్థిని ఎంపిక చేయడమనేది జనరల్ అసెంబ్లీ నిర్వర్తించవలసిన పనులలో ముఖ్యమైనవని

అమెరికా విదేశాంగ మంత్రి రోజర్స్ రష్యా విదేశాంగ మంత్రి గ్రోమికోల మధ్యనేర్పడ్డ సాగనున్న చర్చలపై పలువురి దృష్టి కేంద్రీకృతం కానున్నది

రోజర్స్‌తో ఆ కిసింజర్ వారు గ్రోమికో సమావేశం కావలసి ఉన్నది.

ఆ చర్చలలో పశ్చిమాసియా సమస్యకు ప్రాధాన్యం కలిగించనున్నప్పటికీ ప్రధాన కార్యదర్శి పదవికి అభ్యర్థి ఎంపిక అన్వేషణపై వరిపిత పరిణామం యూరప్ భద్రతా వ్యవహారాల పరిశీలన సమావేశం ఏర్పాటు యూరప్‌లో సేనల తగ్గింపు మొదలగు విషయాలను కూడా రోజర్స్ ప్రస్తావించవలసి వుంటుందని భావిస్తున్నారు

పశ్చిమాసియా సమస్యపై ఇజ్రాయిల్ తోటి, అరబ్ దేశాలతోటి సమితి ప్రతినిధి గున్నార్ జారింగ్‌తోటి కూడా రోజర్స్ చర్చలు జరపాలని సంకల్పించారు.

సమితి సభ్యులమధ్య కుదిరిన అంగీకారం ప్రకారం ఇండోనేషియా విదేశాంగ మంత్రి మాలిక్ ఈ సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు

అధ్యక్షుని ఎన్నికతోటే జనరల్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతాయి

చైనా సభ్యత్వ సమస్యపై రేపు లేదా ఎల్లుండి తొలిసారిగా బలాబలాలు తేల్చవచ్చు వరిశీలనాంశాలను సార్వభౌమ జనరల్ అసెంబ్లీ వివేచించినప్పుడు ఆ పరిస్థితి తటస్థపడనున్నది.

ఏ అంశాన్ని ఏ పద్ధతిలో పరిశీలించాలనే విషయాన్ని ఆ సార్వభౌమ సంఘం నిర్ణయిస్తుంది ఆ సంఘంలో 25 మంది సభ్యులున్నారు

సమితి నుండి తైవాన్ బహిష్కరణకు మూడింట రెండు వంతుల మెజారిటీ అనివార్యమైనట్లుగా ఆ సమస్య ప్రధానమైనదనే అమెరికా తీర్మానాలు. చైనాకు సభ్యత్వం కల్పించాలనే అల్బేనియా తీర్మానాలు పరిశీలనకు వచ్చినప్పుడు జనరల్ అసెంబ్లీ అభిప్రాయమేమిటో స్పష్టంగా తెలుస్తుంది

చైనాకు సభ్యత్వం కల్పించడానికి అమెరికా అడ్డుపెట్టినప్పటికీ తైవాన్‌ను బహిష్కరించాలనే అల్బేనియా తీర్మానం లోని అంశాన్ని ప్రధానమైన విషయంగా పరిగణించాలని అమెరికా వాదిస్తున్నది

ఆ రెండు తీర్మానాలను కలిపి సార్వభౌమ సంఘం చర్చకు పెడితుంగా లేకపోతే దేనికి ప్రాధాన్యత ఇవ్వాలనే విషయాన్ని చర్చకు తీసుకువచ్చి తీవ్ర వాదోపవాదాలకు అవకాశం కల్పిస్తుందా అనేదిమాత్రం తేలవలసి ఉన్నది

అనధికార చర్చలలోనే అంగీకారాల వరకు అంగీకారం కుదరవచ్చు కాబట్టి ఉథాంట్ స్థానే ప్రధాన కార్యదర్శి పదవికి అభ్యర్థి ఎంపిక విషయంపై జనరల్ అసెంబ్లీలో తీవ్ర వాదోపవాదాలు జరగకపోవచ్చు

ఫిన్లాండ్ ప్రతినిధి మాక్ బ్రాకోట్‌సన్ ఆ పదవికి ఎంపిక కావచ్చని భావిస్తున్నారు అయితే ఆయన అభ్యర్థిత్వాన్ని రష్యా నమ్మతగినదానేది ఇంకా అనిశ్చితంగానే ఉన్నది. యూదు వత సంతతికు చెందిన వ్యక్తి కావడంవల్ల బ్రాకోట్‌సన్ అభ్యర్థిత్వాన్ని అరబ్ దేశాలు వ్యతిరేకిస్తున్నాయి

ఆస్ట్రేలియాకు చెందిన కర్ట్‌వాల్డ్‌హెమ్ ఇదితియోపియాకు చెందిన టాకోనేన్ తదితరులు కూడా ఆ పదవికి పోటీ చేయవచ్చు

1.9 అంశాలను జనరల్ అసెంబ్లీ పరిశీలించవలసి ఉన్నది గత 26 సంవత్సరాల సమితి చరిత్రలో ఇన్ని అంశాలు ఎప్పుడూ పరిశీలనకు రాలేదు డిసెంబరు 21వ తేదీకల్లా సమావేశాలు పూర్తి కావాలని నిర్ణయించారు

బంగ్లాదేశ్ సమస్య

జనరల్ అసెంబ్లీలో నేడు చలనమిస్తున్న సంఘటనలు బంగ్లాదేశ్ సమస్య చర్చకు దారితీయవచ్చని భావిస్తున్నారు.

బంగ్లాదేశ్ సమస్యకు పెద్ద ప్రాముఖ్యం లభించకుండా చూడడానికి పాకిస్తాన్ ప్రతినిధులు ఎంత ప్రయత్నించినప్పటికీ సాధారణ చర్చ సందర్భంలోనే విదేశాంగ మంత్రులు తమ వ్యవస్థాపనలలో ఆ సమస్యను ప్రస్తావించగలరని భావిస్తున్నారు.

ఈనెల 21వ తేదీన స్వరణ్ సింగ్ ప్రసంగించవచ్చు

బంగ్లాదేశ్ ప్రతినిధులలో రాజకీయపరమైన ఉద్దేశ్యాలతో పాకిస్తాన్ భారతదేశాన్ని బంగ్లాదేశ్ వలసవాదులుగా కుంటా నిరోధించాలనేదానికి ఇప్పటికే వచ్చిన శరణార్థుల సమస్యకు ఆ వైపంగాలలో ప్రాధాన్యత లభించవచ్చు

ఆర్థిక సాంఘిక వ్యవహారాల మండలిలోను మానవ హక్కుల సంఘంలోనూ కూడా ఆ సమస్య ప్రస్తావనకు వస్తుంది

భద్రతా మండలిలోకూడా ఆ సమస్యను ప్రస్తావించవచ్చు అయితే ఇంతవరకూ మాత్రం ఆ సూచనలు కనిపించడంలేదు

రాజకీయ పరిష్కారసాధనే మార్గమని ఆవిషయంచర్చకువచ్చినప్పుడువలసిరాలు విజ్ఞప్తి చేయగలవని భారత ప్రతినిధులు గట్టిగా అభిప్రాయ పడుతున్నారు

బంగ్లాదేశ్ ప్రజల పట్ల కేవలం రష్యా, యుగోస్లావియా న్యూజిలాండ్ తదితర దేశాలు సానుభూతి ప్రకటించవచ్చు

బంగ్లాదేశ్ విషయం తమ అంతరంగిక సమస్య అనీ, తమకు తోచిన రీతిలో దానిని పరిష్కరించుకొనే అవకాశం తమకు కల్పించాలనే పాకిస్తాన్ వాదనను అరబ్ దేశాలలో కొన్ని ముఖ్యంగా మొరాకో బలపరచవచ్చు

ఐక్యరాజ్యసమితిలో 64 దేశాల వరకు ఉన్న అలీన రాజ్యాలు ఆ సమస్యపై ఒక అభిప్రాయానికి వచ్చాయి

రష్యా వైఖరి

మాస్కో: ద్వితీయ శ్రేణికి చెందిన సమస్యలతో చర్చనీయాంశం నింపడం ద్వారా ప్రధానమైన రాజకీయ సమస్యపై చర్చజరగకుండా తప్పించడానికి అమెరికా దానిమీద తదేశాలు జరిపే యత్నాలను రష్యా ప్రతిఘటిస్తుందనీ, జనరల్ అసెంబ్లీ సమావేశాలు ఈసారి ఉద్రిక్తంగానే ఉంటాయనీ సోవియట్ వార్తా సంస్థ టాస్ వ్యాఖ్యానించినది

సమితి నుండి తైవాన్‌ను బహిష్కరణ ప్రతిపాదనను చైనాకు సభ్యత్వ కల్పన ప్రతిపాదనకూ కమ్యూనిస్ట్ రాజ్యాలు పూర్తిగా మద్దతునిస్తాయని టాస్ తెలిపినది

ప్రతివారు పొగడుచున్న

ముఖేష్

బిన్నీ వస్త్రాల మోడరన్ రిటేల్ షో రూమ్

కాంవల్లి బజార్ పూట్. హైదరాబాద్

నమ్మకమైన మిల్లు రేట్లకు మీద ఒక వర్యాయం విచ్చేసి తెలుసుకుంది

కొత్త సమూనాలు వచ్చాయి

సూటింగులు, షర్టింగులు బెరిపూల్. బెరికాట్. కాటన్ డ్రెస్ వస్త్రాలు

యూనిఫారం క్లాత్, చీరెలు బ్లాంకెట్లు (వులెన్ కాటన్)

కనీసం: రు 20/-ల కొనుగోలుపైన ఉచిత బహుమతి యివ్వగలం.

కనీసం: రు 50/- కొనుగోలుపైన ఆకర్షణీయ బహుమతులు

(H A)

దసరా పండుగకు

కొత్త స్టాకు వచ్చింది

ప్యూర్ సిల్క్ చీరెలు : చేనేత చీరెల పైన

ప్రత్యేక తగ్గింపు 10%

17-9 71 నుండి 29-9-71 వరకు

తుంగస్వామి

(బట్టల దుకాణం)

గోల్డ్ టాకీసు ఎదుట. సుల్తాన్ బజార్; హైదరాబాద్ ఫోన్; 48510

(A.A.)

రకరకాలు మూడు టెలిరాడ్ రేడియోలు ఒక విషయములో సమానమైనవి...


ఆర్ వి 301 మార్క్ II


ఆర్ వి 302 మార్క్ II


సింఫనీ

నిర్దోషమైన పనితనము!

మీ దగ్గరలోనున్న టెలిరాడ్ డీలరు దగ్గరకు వెళ్లి యీ టెలిరాడ్ రేడియోలను పెట్టమని వినండి. ఎంతో బాగున్నాయి అని మీరే అంటారు.

ఆర్ వి 301 మార్క్ II: తక్కువ ధరలో హెచ్చు నాణ్యమైన ఎసి మెయిన్స్ రేడియో. 4 వాల్వులు ఒక సాలిడ్ స్టేట్ రెక్టిఫైయర్. ఐసోలేటింగ్ ట్రాన్స్‌ఫార్మర్. పెద్ద ఓవల్ స్పీకరు. రు. 303*

ఆర్ వి 302 మార్క్ II: ఒక ఘనమైన ఎసి మెయిన్స్ రేడియో. 6 వాల్వులు. పోలియెస్టర్ ఫినిష్‌డైన అందమైన కజ్జ క్యాబినెట్. రు. 328*

సింఫనీ: ఒకటో రకమైన ఎసి మెయిన్స్ రేడియో. 6 వాల్వులు. 2 పెద్ద ఎలిప్టికల్ స్పీకర్లు. బాస్ మరియు ట్రెబుల్ కంట్రోల్లు విడిగా కలవు. సొగసైన వీనీర్ కజ్జ క్యాబినెట్. రు. 511.66*

*ఎక్సైజు డ్యూటీతో సహా. స్థానిక పన్నులు అదనము

TELEVISION RADIO టెలిరాడ్ ప్రైవేట్ లిమిటెడ్

తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు: నేషనల్ ఎలక్ట్రికల్స్ బారక్ బిల్డింగ్ 2/18, మౌంట్‌రోడ్ మద్రాసు-2

బ్రాంచీలు: (1) 5-9-201/2 గ్రౌండ్‌ఫ్లోర్ బిరాగ్ అపార్ట్‌మెంట్, హైదరాబాద్-1 (2) కొయ్యతబిల్డింగ్ ఎం టి రోడ్, ఎర్నాకులం, కొచ్చిన్-16.

TR 82/71 TA

టెలిఫోన్‌ద్వారా

మీ టెలిగ్రాంలని పంపండి మరియు అందుకోండి



టెలిగ్రాం అంటే అత్యవసర వార్తన్నమాట. అది వరిగ్గా అందడానికి వీలుగా పూర్తి చిరునామా యివ్వండి. మీరు టెలిఫోన్ నంబరు యివ్వవచ్చు: ఉదాహరణకి వర్మ టెలిఫోన్ 387694 న్యూ ఢిల్లీ అని వుందనుకోండి. టెలిగ్రాంలోని సమాచారాన్ని టెలిఫోన్‌ద్వారా వినిపించవచ్చు: దాని కాపీని పోస్టులో పంపుతారు. టెలిఫోన్ నంబరు గుర్తు రాకపోతే పూర్తి చిరునామా వ్రాసాక "టిఎస్-రిఫ్" అని వ్రాయండి. టెలిగ్రాం అందుకున్న ఆఫీసు, నంబరు తెలుసుకొని టెలిఫోన్ ద్వారా సందేశాన్ని తెలియజేస్తారు. నంబరు లేకపోతే, మనిషిద్వారా టెలిగ్రాంని అందజేస్తారు.

మీకు మరింతగా సేవ చేయడంలో మాకు తోడ్పడండి

భారత తంతి తపాలా శాఖ

తెలుగు 7/1183

పంచ ప్రఖ్యాతి నార్జించిన మెజీషియన్‌ను చూచుటకు వెంటనే బుక్ చేసుకోండి

గోగియా పాషా

గొప్ప మాజిక్ ప్రదర్శన

రవీంద్ర భారతిలో

శనివారం 25-9-71 తేదీ సాయంత్రం 6-30 9.30.

అడ్వాన్స్ బుకింగ్

ఆక్టికోన్ సాగర్ టాకీస్ వద్ద	ఫోన్: 45452
క్వాలిటి, అబిడ్స్ రోడ్	ఫోన్: 53478
ప్రిన్స్ స్టోర్స్, అబిడ్స్ రోడ్	ఫోన్: 53878
అనంత్ ఆక్షనీయర్స్ సుల్తాన్ బజార్	ఫోన్: 51804

రాంపెంద్ర ఆక్షనీయర్స్, లిబర్టి బిల్డింగ్స్: హైదరాబాద్

రేట్లు: రు: 25/-, 10/-, 5/-, 3/-.

దసరా దీపావళి

పండుగలకు కొత్త స్టాకు ఇప్పుడే వచ్చింది

మోడి ఫాబ్రిక్స్

ఆకర్షణీయమైన రంగులు, అందమైన డిజైనులు

జంటనగరాలలో హోల్‌సేలర్లు కలిగించే శ్రేణికంటే మా వద్ద అత్యధిక శ్రేణిలో గలవు.

ప్రఖ్యాతి చెందిన మోడీన్ నుండి మీకు కావలసిన వస్త్రాలు ఎన్నుకోండి

చూటింగులు:- షర్టింగులు, బెరిన్, బెరికాట్

చీరెలు: జపానీస్ నైలెక్స్, బ్రాస్సో, మోడిసింథ్

డ్రెస్: వస్త్రాలు (200 డిజైనులు)

25% తగ్గింపు

విచ్చేయండి:

మోడి ఫాబ్రిక్స్

రిటేల్ షో రూమ్

(ప్రొప్రయిటర్: మోడి స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్స్ కంపెనీ లిమిటెడ్ మోడినగర్)

బషీర్‌బాగ్, హైదరాబాద్ ఫోన్: 36665

(H. A.)

రాష్ట్రంలో ప్రతిపక్ష కాంగ్రెస్ రద్దయినట్టే

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపక్ష కాంగ్రెస్ పూర్తిగా అస్తిత్వాన్ని కోల్పోయినది

గుజరాత్‌లోని ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యులు కొందరు అధికార కాంగ్రెస్‌లో చేరడానికి అంగీకరించినట్టు

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతిపక్ష కాంగ్రెస్ శాసన సభ్యులు పద్నాలుగు మంది రాజ్యసభ సభ్యులు ముగురు అధికార కాంగ్రెస్ చేరడానికి దరఖాస్తు పెట్టుకున్నారు. ప్రతిపక్ష కాంగ్రెసు ఆంధ్రప్రదేశ్ నుండి లోక్‌సభలో ప్రాతినిధ్యం లేదు

కొన్నాళ్ళ క్రితం ప్రధానిని కలుసుకొనిన ప్రతిపక్ష కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జి సి కొండయ్య తమనాయకులను సందరిని అధికార కాంగ్రెస్‌లో చేర్చుకొనవలసినదిగా కోరారు ప్రధానితోను, పార్టీలోని ఇతర నాయకులతోను సంప్రదించిన మీదట కాంగ్రెస్ అధ్యక్షులు జి. సంజీవయ్య వీరిని పార్టీలో చేర్చుకొనే విషయమై నిర్ణయాన్ని తీసుకుంటారు. అవసరమైతే కేంద్ర పార్లమెంటరీ బోర్డు లేక కార్యవర్గం సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు.

ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యులను మూకుమ్మడిగా అధికార కాంగ్రెస్‌లో చేర్చుకొనడాన్ని కాంగ్రెస్‌లో చేర్చుకొనడాన్ని కొందరు నాయకులు వ్యతిరేకిస్తున్నారు వ్యక్తిగతంగా ఒక్కొక్కరి కేసును పరిశీలించి సంస్థలో చేర్చుకొనాలని వారి అభిప్రాయం ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి కూడా ఇట్టి అభిప్రాయాన్నే కలిగి ఉన్నారు

రాజ్యసభ సభ్యుడు వి. బి రాజు కాంగ్రెస్ అధ్యక్షులు డి సంజీవయ్యను నిన్న కలుసుకొని ప్రజాసమితి అధికార కాంగ్రెస్‌లో విలీనరణకై ఆమోదించిన తీర్మానాన్ని అందచేశారు అధికార కాంగ్రెస్ నాయకత్వం ఈ విషయమై త్వరలో నిర్ణయాన్ని తీసుకొనగలదు

విధాన సభలో 28 మంది విధాన పరిషత్తులో ఎడుగురు లోక్‌సభలో పదిమంది రాజ్యసభలో ఒకరు ప్రజాసమితి సభ్యులు ఉన్నారు.

బొల్లారం హనుమాన్ వ్యాయామశాల సంతకు కార్యవర్గం

సికింద్రాబాద్ సెప్టెంబర్ 21

స్థానిక బొల్లారం హనుమాన్ వ్యాయామశాల కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికైనారు

అధ్యక్షులు ఆర్ బి. సత్యనారాయణ (అధ్యక్షుడు) కె సత్యనారాయణ (ఉపాధ్యక్షుడు) వి. మోహనరావు (కార్యదర్శి) బి. ప్రేమ్‌రాజ్ (కోశాధికారి) వి ఎల్. నరసింహ వి నరసింహ, వి ఎం శ్రవణ కుమార్ ఎం. శంకరరెడ్డి టి బి భీమ్‌రాజ్, వి.ఎస్ నరసింహస్వామి వి బి దశరథ్. ఇ జైహింద్ కుమార్, బి సజన్‌లాల్ (సభ్యులు) వి ఎం లక్ష్మయ్య (వస్తాద్ టి పాయిలు (కలీపా). కిషన్ భయ్య (తర సాము వస్తాద్) వి రాముల (కలీపా) వి పోరయ్య (వస్తాద్)

ఈనెల 24వ తేదీ రోటరాక్ట్ క్లబ్ వారి వినోద కార్యక్రమం

హైదరాబాద్, సెప్టెంబర్ 21

హైదరాబాద్ ఉత్తర ప్రాంత రోటరీరాక్ట్ క్లబ్ వారు ఈ నెల 24వ తేదీనాడు సాయంకాలం రవీంద్ర భారతిలో వినోద కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు క్లబ్ సేవా కార్యక్రమాల సహాయార్థం ఈ కార్యక్రమం జరుపుతున్నారు దీనిద్వారా వచ్చే ఆదాయంలో అధిక భాగం బంగ్లాదేశ్ శరణార్థుల సహాయానికి విరాళంగా ఇస్తారు.

గవర్నర్ శ్రీ బండూభాయి దేశాయ్ ముఖ్య అతిథిగా హాజరవుతారు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రి శ్రీ విజయభాస్కర రెడ్డి తదితరులు కూడా హాజరవడానికి అంగీకరించారు

"బిందాస్" నృత్య నాటిక ఈ కార్యక్రమంలో ముఖ్యాంశం. దీనికి డాక్టర్ ఎన్, ఆర్. వి, స్వామి దర్శకులు.

30వ తేదీన అలీన రాజ్యాల మంత్రులస్థాయి సమావేశం ప్రారంభం

ఐక్యరాజ్యసమితి సెప్టెంబర్ 21 (ఎ.ప.)

అలీనరాజ్యాల మంత్రుల స్థాయి సమావేశం ఈనెల 30వ తేదీన ప్రారంభమవుతుందని ఐకరాజ్యదేశ సమన్వయకర్తగా ఇక్కడ ఖరారయిందని ఐక్యరాజ్య సమితిలోని శ్రీలంకా ప్రతినిధి చెప్పారు.

మంత్రుల స్థాయి సమావేశానికి సమర్పించే ముసాయిదా తీర్మానాన్ని రూపొందించినట్లు ఆయన విన్న ఇక్కడ చెప్పారు.

జాంబియా ప్రతినిధియైన వెర్నన్ మాన్సన్‌మ్యాంగా ఆ సమావేశానికి అధ్యక్షుడుగా ఉన్నారు.

బంగ్లాదేశ్ సమస్యకు సంబంధించిన అంశాన్ని ఆ ప్రకటనలో ఈ వరకే చేర్చారు.

ఆ ప్రకటన వివరాలను అయన వెల్లడించలేదు.

గతవారం అక్టోబరులోనే ఆ ప్రకటన వివరాలను రూపొందించాలని అయన చెప్పారు. అయితే ఏయే దేశాలు ఆ పత్రంలో పాల్గొన్నాయో మాత్రం ఆయన తెలుపలేదు.

మంత్రుల స్థాయి సమావేశానికి సన్నాహాలు సంతృప్తికరంగా సాగుతున్నాయని మాత్రం అయన చెప్పారు.

ప్రభుత్వరంగ సంస్థలపై పార్లమెంటరీ కమిటీసభ్యుల యూనివర్సిటీ ఆవరణలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్‌ను ఈ నెల ఒకటవ తేదీనాడు సందర్శించినప్పటి దృశ్యం

ముజీబ్‌పై విచారణ ప్రారంభమై తీరుతుంది

విశ్లేషకుల ఊహ

కరాచి సెప్టెంబర్ 21 (ఎ ఎఫ్ పి)

బంగ్లాదేశ్ నాయకుడు షేక్‌ముజీబుర్ రహమాన్‌పై న్యాయవిచారణ పూర్తి కాలేదని అలనాటి న్యాయవిచారణ వారంభమే కాకపోయి ఉండవచ్చునని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

బంగ్లాదేశ్ సమస్యకు పరిష్కారమార్గం రూపొందించే వరకు ముజీబ్ పరిస్థితి గురించి అసలు వివరాలు వెలువడకుండా యూహాఖాన్ జాగ్రత్త పడుతున్నట్టు పరిశీలకులు పేర్కొన్న ఇక్కడి చెప్పారు.

అత్యధిక మెజారిటీ గెలుచుకొన్నప్పటికీ అవామీలీగ్ నాయకుల సత్ప్రవర్తనకు భంగం వచ్చినందున ఏర్పడిన పరిస్థితిని పరిశీలించి పరిష్కరించి అధికారాన్ని ప్రజాప్రతినిధులకు అప్పగించేందుకు ఈ నెల 19న వెలువడిన ప్రకటనలో ముజీబ్ సంతకం లేకపోవడం, అయన రాజకీయ సలహాదారు డాక్టర్ కమాల్ హుసేన్ నియోగం గురించిన ప్రస్తావనలేదని పరిశీలకులు పేర్కొన్నారు.

పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీలోని 78 స్థానాలు రాష్ట్ర అసెంబ్లీలోని 169 సీటులకు నవంబర్ 2 డిసెంబర్ 9 మధ్య కాలంలో తూర్పు బెంగాల్‌లో ఉపసంహరణలు జరుగవచ్చునని ప్రకటనలో తెలిపారు.

విద్యార్థుల సంకల్ప

(1వ పేజీ తరువాయి)

మ్మేళనం విజయవంతం చేయాలని శ్రీ ఎం. ప్రభాకరరెడ్డి శ్రీ ఆర్. కోటేశ్వరరావు కూడా ఒక ప్రకటనలో చేశారు. వీరు ఉస్మానియా విద్యార్థి కార్యాచరణ సమితి అధ్యక్ష కార్యదర్శులు.

సోవియట్ నాయకుడు శ్రీ ఎం మాధవ రెడ్డి ఒక ప్రకటనలోనూ వారి ధిరాయింపులో తప్పేమీ లేదనీ రెడ్డి చూపిన తీరు గమించదగ్గ లోపాన్ని ప్రతిపాదన పరంగా పరిష్కరించాలనీ సూచించారు. వీరు ఉస్మానియా విద్యార్థి కార్యాచరణ సమితి అధ్యక్ష కార్యదర్శులు.

అభివృద్ధి నిధులను వినియోగించుకోజాలని వెనుకబడిన రాష్ట్రాలు

న్యూఢిల్లీ సెప్టెంబర్ 21 (యు ఎన్ ఐ)

ప్రభుత్వ వ్యవస్థలో ఉన్న లోపాల కారణంగా వెనుకబడిన రాష్ట్రాలు తమకు కేటాయించిన అభివృద్ధి నిధులను పూర్తిగా వినియోగించుకొనలేకపోతున్నాయి.

వెనుకబడిన రాష్ట్రాలు వానికి కేటాయించిన అభివృద్ధి నిధులను సక్రమంగా వినియోగించుకొనలేక పోయాయి. అరుణాచల్; అస్సాం బీహార్ జమ్మూ కాశ్మీర్ మధ్య ప్రదేశ్ మేఘాలయ నాగాలాండ్ ఒరిస్సా రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్ పశ్చిమ బెంగాల్.

ఈ అంశాన్ని ప్రధానంగా చర్చించే నిమిత్తం కేంద్ర ఆర్థిక మంత్రి వై బి చవాన్ త్వరలో సారం ఈ రాష్ట్రాల ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

భూమిని సాగులోనికి తెచ్చడం చిన్ననీటి వనరులు, కొత్త పెంపకం పంటల కార్యక్రమాలకు వ్యవసాయ పరపతి సంఘాల ఆర్థిక సహాయం నుండి నిధులు లభించుతాయి. ఈ నిధులను వెనుకబడిన రాష్ట్రాలు సక్రమంగా వినియోగించుకొనవలసి ఉన్నది.

వెనుకబడిన రాష్ట్రాలలో విపరీత అభివృద్ధి పథకాలు అమలు సంతృప్తికరంగా సాగకపోవడానికి కారణాలు ఇవి;

ప్రాథమిక స్థాయినుండి డైవరకు సహకార పరపతి సంస్థల బలహీనంగా ఉండటం అధిక ఓవర్ డ్రాఫ్టులు. ఆర్థిక వనరులు లోపించడం, సహకార పరపతి సంస్థలలోని లోపాలు

జపాన్ స్పీకర్‌తో ఢిల్లాన్ చర్చలు

టోక్యో సెప్టెంబర్ 21 (పి.టి.ఐ)

లోక్‌సభ స్పీకర్ శ్రీ జి ఎస్ ఢిల్లాన్ జపాన్ దిగువ సభ పార్లమెంటు) అధ్యక్షుడు శ్రీ నాగా పునాదితో సన్న ఇక్కడ చర్చలు జరిపారు.

బంగ్లా సమస్య మొదలుకొని దైనా వ్యవహారం వరకు పెక్కు అంశాలపై వారు చర్చలు జరిపారు.

శ్రీ ఢిల్లాన్, జపాన్ ఎగువ సభ అధ్యక్షుడు శ్రీ కెంజో కిషోతో ఇదే చర్చలు జరిపారు.

భారత దేశానికి జపాన్ పార్లమెంటరీ బృందాన్ని పంపించవలసిందిగా ఆయన పలుసార్లు వారికి ఆహ్వానాన్ని అందజేసారు. తమ ప్రతినిధి వర్గాన్ని పంపించడానికి వారు సమ్మతించారు. కాని వారి పర్యటనకు సంబంధించినతేదీని ప్రకటించలేదు.

ప్యారిస్‌లో ఇటీవల జరిగిన అంతర్జాతీయ పార్లమెంటరీ సమావేశంలో బాధిత దేశం బంగ్లాదేశ్ సమస్యపై ప్రతిపాదించిన తీర్మానానికి వ్యతిరేకించినందుకు జపాన్ ప్రతినిధివర్గాన్ని శ్రీ ఢిల్లాన్ అభినందించారు.

ఉపాధ్యాయులకు సెలవు దరఖాస్తు ఫారాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 21

ఉపాధ్యాయుల సమ్మెకాలపు జీతాలు గురించి వెలువడిన జి. వో ప్రకారం ఏ పిల్ 12 నుండి 24 వరకు వారు సెలవు దరఖాస్తు పెట్టుకోవలసి ఉంటుంది గనుక ఉపాధ్యాయుల సంఘం నగరశాఖ వారు తయారు చేయించి అచ్చువేసిన దరఖాస్తు ఫారములో సెలవుపెట్టుకోవాలని యూనియన్ కార్యదర్శి శ్రీ గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

బంగ్లా శరణార్థులపట్ల సోవియట్ సానుభూతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 (యు.ఎన్ ఐ)

భారత దేశానికి తరలివస్తున్న లక్షలాది బంగా శరణార్థులపట్ల సోవియట్ సానుభూతిని వ్యక్త పరిచారు.

ఈ శరణార్థులకు వారికన్న పేదలవంత సహాయం చేస్తుందని ఆయన తెలిపారు.

Prabhat

సెప్టెంబర్ 22, 23 తేదీలు

రోజూ ఉదయం 11.30 ఆట

మహాబలుడు

కృష్ణ వాణిశ్రీ రాజబాబు గీతాంజలి

రహత్

ప్రతిరోజు ఉదయం 10-30 గం

ఆత్మ గౌరవం

ఏ నాగేశ్వరరావు కాంచన రాజశ్రీ గుమ్మడి రేలంగి, సూర్యకాంతం శ్రీధరు పత్యేక తరగతి 60 పైసలు

నేడే చూడండి!

శ్రీమంతుడు

అప్పర-లాల్‌దర్వాజ

అమర్ టాకీస్—చిక్కడపల్లి

రోజూ 3 ఆటలు 2-30, 6-30, 9-30

బాలాజి-ముషీరాబాదు

నేడు రేపు

ఉదయం 11.00 గం

బొబ్బిలి యుద్ధం

తా:- ఎన్ టి రామారావు భానుమతి జమున, ఎస్. వి. రంగారావు పద్మనాభం

10వ సంయుక్త వారం

లోస్టు ఎంటర్ ప్రైజెస్

మేరా గాంవ్ మేరా దేష్

ఈస్ట్‌మన్ కలర్

దర్శకత్వం సంగీతం

రాజ్ ఖోస్లా లక్ష్మీకాంత్ ప్యారేలాల్

ఆశాపరేఖ్ ధర్మేంద్ర లక్ష్మీఛాయా, వినోద్‌ఖన్నా జయంత్

రోజు 3 ఆటలు 3.00, 6.15, 9.30

విక్రాంతి

హైదరాబాద్

సిండి ఎంటర్ ప్రైజెస్ రిలీజ్

అప్పర-లాల్‌దర్వాజ

నేడు, రేపు

ఉదయం 11.30 గం

రాణి రత్నప్రభ

తా: ఎన్. టి రామారావు అంజలి, రేలంగి

10వ సంయుక్తవారం

అప్పుడు చూడండి!

అంతర్జాతీయస్థాయిగల ఛాలెంజర్ చిత్రం!

కృష్ణ విజయలక్ష్మి

శ్రీదేవి మాయాబజార్

మోసగాళ్లకు మోసగాడు

వెంకటేశ్ రోజూ 3 ఆటలు 2-30 6-00 9-30

అంజలి 2-15, 6-30, 9-30

సెప్టెంబర్ 24 నుండి

సత్య అల్వాల్ | నటరాజ్ మహబూబ్‌నగర్ | లక్ష్మి వరంగల్

3వ సంయుక్త వారం

విజయశ్రీ పిక్చర్స్

"మన్ మందిర్"

(ఈస్ట్‌మన్‌కలర్)

వహీదా రెహమాన్, సంజీవ్ కుమార్ శత్రుఘ్న కుమార్, దేవిద్ అరుణఇరాని నమాజుద్ హెలెన్ రాకేష్‌రోషన్ కాంచన

రామకృష్ణ 16ఎమ్.ఎమ్.

అనఇచిత్రం ప్రారంభం

3.00, 6.15, 9.30

సుదర్శన్-(ఎయిర్‌కూల్డ్) పెద్దలకు మాత్రమే

అక్కినేని చలన చిత్రోత్సవం

నేడే చూడండి ఉ: 11.30 గం.

"ఆరాధన"

తా: ఎ నాగేశ్వరరావు సావిత్రి

నేడు, రేపు

జమరుద్ 12.00 గం | దీపక్ 11.30 గం

ఏరౌండ్ ది వరల్డ్

దిక్కులేరి

తాజ్ కపూర్, రాజశ్రీ.

రేపటి నుండి

వాసంతి సమర్పణలో శ్రీకర్మవీరయ్య

భలేపాప

దర్శకత్వం కె.ఎస్.ప్రకాశరావు

చిత్రాలయ వాసంతి కిస్ త్రిలోక్

అప్పర

(లాల్‌దర్వాజ) హైదరాబాద్

రోజూ 2.30, 6.00, 9.30.

సోవియట్ విదేశాంగ శాఖ ఉన్నతాధికారి ఢిల్లీ రాక

న్యూఢిల్లీ సెప్టెంబర్ 21 (పి టి ఐ)

సోవియట్ విదేశాంగ శాఖ ఉన్నతాధికారి ఎస్ అల్బర్కిన్ అకస్మాత్తుగా గత రాత్రి ఢిల్లీ వచ్చారు.

నేడు విదేశాంగ శాఖ మంత్రి శ్రీ సర్దార్ స్వరణ్ సింగ్‌తోను కొందరు అధికారులతోను ఆయన చర్చలు జరిపారు.

అల్బర్కిన్ సోవియట్ విదేశాంగ శాఖల ఐక్యరాజ్య సమితి వ్యవహారాల శాఖకు అధిపతి. ఆయన ఈ సందర్భంలో సమితి సమావేశాలలో చర్చకు వచ్చే విషయాలపై చర్చించినట్లు తెలుస్తున్నది. ఆయన ఇక్కడ రెండు రోజులు ఉంటాడు.

నగరంలో నేడు

ఏకాదశి సందర్భాన్ని పురస్కరించుకొని జరుగుతున్న సమారాధన పూజలు సంగీతోత్సవ సందర్భంగా సాయంకాలం 6-30 గంటలకు సంగీతనాటక అకాడమీ హాలులో శ్రీమతి మాంతీ పద్మనాభరావు గాత్రకచేరీ శ్రీ ఏ మురళీధర్ వయొలిన్ శ్రీ ఎస్. పి రమణ మృదంగం.

* * *

తిరుమలగిరి కొనేరు పీఠాధిపతి శ్రీ వేంకటేశ్వర పరమాత్మ దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉదయం 7 గంటలకు శ్రీ యు నాగేంద్ర నాయుడు, శ్రీ శారదా ఫిలిమ్స్ సికింద్రాబాద్‌వారి విష్ణు ధ్వజారోహణ ఉత్సవం జరుగుతుంది.

ఉదయం 9 గంటలకు శ్రీ వేంకటేశ్వర కేరీ కంపెనీ, సికింద్రాబాద్‌వారి విష్ణు దేవస్థానం వెలువల ఊరేగింపు రాత్రి 7 గంటలకు శ్రీ కరకొండ సత్యనారాయణ సికింద్రాబాద్. వారి విష్ణు దేవస్థానం ఆవరణలో శేషవాహనం ఊరేగింపు జరుగుతాయి.

* * *

సాయంత్రం 6 గంటలకు 2641 కింగ్స్‌వేలో జపాయి పత్రస్థుల సమావేశం జరుగుతుంది "మానవులంతా ఒకటే" అనే అంశంపై శ్రీమతి జమా బోరాబీ ప్రసంగిస్తారు.

ఇబ్రాహీంపట్నంలో హిందీ దినోత్సవం

హైదరాబాద్ సెప్టెంబర్ 21

ఇబ్రాహీంపట్నంలో హిందీ, సేమీ మండల అధ్వర్యాన హిందీ దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు శ్రీ బాగాయత్ రామారావు అధ్యక్షత వహించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం హిందీ శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాంనిరంజన్ పాండే పండిత్ నరేంద్రజీ ముఖ్య అతిథులుగా విచ్చేశారు.

ప్రాంతీయ భాషలతోపాటు రాష్ట్రభాష అవసరాన్ని గురించి హిందీని రాష్ట్రభాషగా అంగీకరించి దేశ సమైక్యతకు పాటు పడవలసిన పిలుపునిచ్చారు.

హిందీ పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు పండిత్ నరేంద్రజీ ప్రమాణ పత్రాలు పంచిపెట్టారు.

అంతకుముందు శ్రీ ఎస్ యాదగిరి కర్మ అతిథులకు స్వాగతం చెప్పారు.

శ్రీ జి విరామారావు వందన సమర్పణ చేశారు.

సిరిసిల్ల సమితికి 50 వేల కూలీ

(అంతర్గత విలేకరి)

వేములవాడ సెప్టెంబర్ 21

సిరిసిల్ల పట్టణ సమితి అధ్యక్షవ్యవహారాలు నియోగం. వారు సమితి అధ్యక్షుల పని పరిధిలోని అధ్యక్షులు ఇటీవల సమావేశమై సమితికి దిగువ పేదలకు మంజూరి అయిన పథకాన్ని ఆమోదించి తీర్మానించారు.

నగరానికి షేర్వానీ రాక

హైదరాబాద్ సెప్టెంబర్ 21

అఖిల భారత చిత్రపత్రికల సంపాదకుల సంఘపు అధ్యక్షులు శ్రీ ఎ షేర్వానీ నేడు బెంగుళూరు నుండి ఇక్కడకు వచ్చారు. రేపు రాష్ట్ర విభాగసభ్యులతో సమావేశం అయి సాయంకాలం ఆయన ఢిల్లీకి బయలుదేరుతారు.

దసరా పండుగకు గొప్ప ఆఫర్

10% తగ్గింపు

ఫుల్‌వాయిల్, 2×2. ప్రింటెడ్ జార్జెట్. విజయలిన్ ప్రింటెడ్ టెరిలీన్ కాలిసిల్క్, ఇతర చీరెలపైన మరియు డ్రెస్ వస్త్రాలు. బెల్-బాటమ్స్‌పైన కూడా 10% తగ్గింపు గలదు

రూపమ్

(మహిళల కేంద్రం)

కోఠి, బ్యాంక్ వీధి, హైదరాబాద్. ఫోన్: 47362

త్వరపడండి త్వరపడండి

రక్త కన్నీరు

ప్రఖ్యాతిగాంచిన నగభూషణం వారి బృందం

రవీంద్రభారతిలో

1971 సెప్టెంబర్ 26 27 తేదీలు రాత్రి 9 30కు

రేట్లు: రు: 5 — 10/- 15/- 25/-

(రు 10/- అంతకు పైబడిన సీట్లు రిజర్వేషన్ గలదు)

అడ్వాన్సుబుకింగ్ తాజ్ షేరాన్ హోటల్ ద్వారక హోటల్, స్వరాజ్యహోటల్

(ఆ-4965)

Printed by K. R. Pattabhiram B.A for the Proprietors of The Deccan Chronicle Press 46 Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E. Editor: Gora Sastry.

సెప్టెంబర్ 24 తేదీ శుక్రవారం ఉదయం 9-50లకు గొప్ప విడుదల

అతిలోక సౌందర్యరాశి స్మృతిచిహ్నం తాజ్‌మహల్ అంతస్థులెరుగని అనురాగానికి అంకితమైంది భాగ్యనగర్! సౌందర్యానురాగాల మేళవించిన అపురూప ప్రణయానికి రూపకల్పన

సురేష్ మూవీస్

ప్రేమనగర్

ఈస్ట్‌మన్ కలర్

దర్శకత్వం: కె.ఎస్.ప్రకాశరావు

నిర్మాత: డి.రామానాయుడు

నవయుగ

బసంత్ హైదరాబాద్ | షామ్ ఎయిర్‌కండిషన్డ్ | అంజలి సికింద్రాబాద్

శుక్రవారం రోజు ఆటలు: 9-50, 2-30, 6-00, 9-30

శనివారం నుండి పూర్తి వారం పరకు రోజూ 4 ఆటలు. 11-00 2-30 6-00 9-30.

నేడే అడ్వాన్సుబుకింగ్ బసంత్: రు 2.90లకు మాత్రమే ఉ: 11-00 నుండి 1-00 గంటల సా॥ 4-00 నుండి 7-00 వరకు

షామ్: ఆటలవేళల్లో అంజలి: 20 లకే నుండి ఉ॥ 11-00 నుండి 1-00 గంటల సా॥ 4-00 నుండి 6-00 గంటలు

దుర్గకళామందిర్ పరంగల్ | అలంకార్ పరంగల్ | అశోక్ నిజామాబాద్ | వెంకటలక్ష్మి ఖమ్మం

బసంత్‌లో మాత్రమే 24 తేది ఉదయం 9.50 లకు భారతి వా

ఎడ్మిషన్ రేట్లు: రు. 10/- 5/- 3/- 2/- థియేటర్ వద్ద టికెట్లు దొరుకును